
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 28, జూన్, 2023 16 పేజీలు


## చినుకులు పడితే నగరం చిత్తడే



అధ్వానంగా ఉన్న రోడ్డు

ముప్పు ప్రాంతాల రక్షణ ముందస్తు చర్యలేవి

నిర్లక్ష్యం నీడలో బల్దియా అధికారులు

16లో..

### పాడి సంపదపై మక్కువతో
## క్షీరవిప్లవాన్ని రక్షిస్తున్న ఎన్ఆర్ఐ



రోజుకు 700 లీటర్ల పాల ఉత్పత్తి

30మందికి ఉద్యోగ బృతి కల్పిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న వైనం

## వంట కార్మికులకు గౌరవ వేతనం
# అందని ద్రాక్షేనా?

- అమలుకు నోచుకోని ప్రభుత్వ ఉత్తర్వులు
- బిల్లుల చెల్లింపు లో జాప్యం ఎందుకు ?
- 9 నెలలుగా అందని కోడి గుడ్డు బిల్లు
- ఆందోళనలో మధ్యాహ్న భోజన కార్మికులు



**ములుగు, జూన్ 26, ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనం అందని ద్రాక్షలా మారింది. గౌరవ వేతనం రూ.2 వేలు పెంచుతున్నట్లు ప్రటించి ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదు. వంటి చేసిన డబ్బులు రాకపోవడం, 9 నెలలుగా కోడి గ్రుడ్డు బిల్లులు రాకపోవడంతో వంట కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల మధ్యాహ్న భోజన కార్మికులు ఒక్క రోజు వంట చేయక నిరసన కార్యక్రమాలు చేపట్టారు.
















# చినుకులు పడితే నగరం చిత్తడే

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ నగరంలోని కొన్ని ప్రాంతాలకు ఎప్పటిలాగే వరద ముంపు పొంచి ఉందా? ప్రతి ఏటా వర్షాకాలంలోనే కాదు. నగరంలో పలు చోట్ల ఎప్పుడు గట్టిగా వర్షం పడినా నగరంలోని పలు ప్రాంతాలు వరదతో చిన్నపాటి చెరువలను తలపిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. పలు డివిజన్లలోని కాలనీలు, నీట మునిగిన ప్రతీసారి ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు అంటూ ఊదరగొట్టే ప్రజాప్రతినిధులు, అప్పుడు కనబడే బల్దియా అధికారులు ఈ సారి ముంపు ప్రభావ ప్రాంతాల నుండి ప్రజలను ఎలా రక్షిస్తారు అనే సందేహాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నైరూతి రుతపవనాల రాకతో ఆలస్యం కారణంగా వర్షాలు ఇంకా ప్రారంభం కాలేదు. ఒక వేళ అనుకున్న సమయానికి ప్రారంభమైతే పరిస్థితి మరోలా ఉండేది. స్మార్ట్ సిటి పనుల పేరుతో చౌరస్తా మేయిన్ రోడ్డు పక్క అండర్ డ్రైనేజి పనులు, డివిజన్ల పరిధిలో ఉన్న డ్రైనేజి కాలువలు, నగరంలో కొన్ని చోట్ల వర్షపు నీరు బయటకు పోయేందుకు వీలుగా నిర్మిస్తున్నటువంటి కల్వర్టు నాలా పనులు ఇంకా పూర్తికాలేదు. కొన్ని చోట్ల కాలనీలలో డ్రైనేజీ కాలువలను సరిగ్గా శుభ్రం చేయడం లేదని ముఖ్యంగా పెద్ద నాలాలలో వ్యర్థాలతో కూడిన మట్టిని సకాలంలో తొలగించడంలో బల్దియా సానిటరీ అధికారులు, సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని నగర ప్రజలు మండిపడుతున్నారు. ముఖ్యంగా బల్దియా పరిధిలో మేయిన్‌రోడ్డు నుండి మొదలుకొని గల్లీల వరకు అక్రమణకు గురైనా నాలాలను పట్టించుకునే అధికారులే లేరని నగరానికి పొంచి ఉన్న వరద ముంపుకు శాశ్వత పరిష్కారం చూపడం లేదని మాటల వరకే పాలకవర్గం, బల్దియా పరిమితం అయిందని ప్రతి ఏటా సర్వేలతోనే సరిపెడుతున్నారని ఈ వర్షాకాలంలోనూ కాలనీలు వర్షాలకు మునగాల్సిందేనా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ముందస్తు తాత్కాలిక చర్యలైనా తీసుకునే దిశగా అధికారులు ప్రయత్నించడం లేదా అని ప్రజలు అయోమయంలో ఉన్నారు. ఇప్పటికే వానలు పడి ఉంటే నగరం పరిస్థితి ఎలా ఉండేదోనని నగర వాసులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు మేల్కొని వరద నీటిలో రూట్ మ్యాప్‌లతో పడవల్లో తిరుగుతూ అంచనాల్లో తేలియాడే పరిస్థితులకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరాన్ని గుర్తించాల్సి ఉందని అధికారులు కేవలం కంటితుడుపు చర్యల కోసం వర్షాకాలం ముందు గత పాఠలను నెమరువేసుకోవడం మానుకొని వాస్తవ పరిస్థితులను ఉన్నతాధికారులకు నివేదించాలి. నగరాన్ని వరద ముంపు నుంచి తప్పించేందుకు శాశ్వత పరిష్కారమార్గం అన్వేషించాలని అప్పుడే ఏటా అధికారులు పడవ తప్పలు, వదర నీటిలో ప్రజలకు ఫీట్లతో పాటు ఇబ్బందులు తప్పుతాయి.





# వంట కార్మికులకు గౌరవ వేతనం అందని ద్రాక్షేనా ?

(మొదటి పేజీ తరువాయి..)

ములుగు జిల్లాలో ధర్నా కార్యక్రమం చేపట్టి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. బిల్లులు రాకపోవడంతో తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన చెందుతున్నారు. పెంచిన గౌరవ వేతనం కాగితాలకే పరిమితం అయిందని, చేతికి రూపాయ కూడా రాలేదని, ఇదేమి ప్రభుత్వమని వారు బాహాటంగా విమర్శిస్తున్నారు. మేము నిరంతరం శ్రమిస్తూ వంటి చేసి విద్యార్థులకు పెడితే వారిచ్చే అతి తక్కువ వేతనం కూడా సరిగా ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ ప్రకటించిన దానికి విలువలేకపోవడం ఏంటని వారు అంటున్నారు. ములుగు జిల్లాతో పాటు రాష్ట్రంలో 26 వేలకు పైగా ప్రభుత్వ బడులుండగా, అందులో 54 వేల మంది మధ్యాహ్న భోజన కార్మికులు పనిచేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో సుమారు 19 లక్షల మంది విద్యార్థులు భోజనం తింటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రారంభంలో ఉచితంగా వండి పెట్టేవారు. 2008 నుండి కార్మికుల ఆందోళన ఫలితంగా ఒక్కొక్కరికి రూ. 1 వెయ్యి గౌరవ వేతనం పెంచారు. ఈ క్రమంలో గత సంవత్సరం మిడ్డీ మీల్స్ ఎజెన్సీలు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చెపట్టడంతో సిఎం కేసిఆర్ రూ. 2 వేలు గౌరవ వేతనం పెంచుతున్నట్లు ప్రకటించారు. ఏడాది కాలం తరువాత ప్రభుత్వం ఉత్వర్వులు విడుదల చేసినప్పటికీ వారికి జీతాలు రావడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇదిలా ఉంటే పెండింగ్ వేతనాలు అకౌంట్‌లలో పడట్లేదని, కోడి గ్రుడ్డు బిల్లులు చెల్లించడం లేదని, ప్రభుత్వం కోడి గ్రుడ్డుకు రూ. 5 మాత్రమే చెల్లిస్తుండగా, దుకాణాల్లో రూ. 6 లు చెల్లి ంచి గుడ్డు పెడుతున్నామని, దీనితో తాము తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు.

# క్విజ్ పోటోల్లో విద్యార్థుల ప్రతిభ

మహాముత్తారం, జూన్ 26, ప్రభాతవార్త

మహాముత్తారం మండలకేంద్రంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీల్లో విద్యార్థులకు నిర్వహించారు. ప్రథమ బహుమతి మోడల్ పాఠశాలకు చెందిన తాటి సాయి లోహిత, విద్యాశ్రీ, ద్వితీయ బహుమతి కేజీబివి మహాముత్తారం విద్యార్థిని అక్షయ, హాసీని గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థినీలకు తెలంగాణ బ్యాంక్ మేనేజర్ సంతోష్, నోడల్ అధికారి నిఖిల్ ప్రశంసా పత్రాలను విద్యార్థినీలకు అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో సిఎఫ్ఎల్ కౌన్సిలర్ రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పిఏసిఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్

మహాముత్తారం, జూన్ 26, ప్రభాతవార్త



పిఏసిఎస్ సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఛైర్మన్ సోమ శాంత కుమార్ మంగళవారం మాట్లాడుతూ.. మండలంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసి, రైతుల ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేశామని అన్నారు. 45వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. రైతు ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతున్నాయని వారు పేర్కొన్నారు. పిండి బస్తాలు డిఏపి, యూరియా అందుబాటులో ఉన్నాయని, జీలుగు బస్తాలు ఉన్నాయని కావాల్సిన రైతులు సద్వినియోగం పర్చుకోవాలన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ఏఎమ్మార్ చర్యలు..

## తాడిచర్ల ఓసిపీలో 5వేల మొక్కలు నాటిన అధికారులు



మల్హర్‌రావు, జూన్ 26, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ కోసం తాడిచర్ల ఓసీపీలో బొగ్గు వెలికి తీస్తున్న ఏఎమ్మార్ లిమిటెడ్ కంపెనీ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఏఎమ్మార్ వైస్ ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలకేంద్రమైన తాడిచర్లలోని ఓసిపి ఆవరణలో గల మానేరు సమీపంలో నిర్మించిన కరకట్ట వెంబడి మోగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా వివిధ జాతులకు సంబంధించిన 5వేల మొక్కలను నాటారు. నాటిన ప్రతి మొక్కకు ప్రత్యేక రక్షణ చర్యలు తసీఉకుంటామని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి ఓసిపి ఆవరణలో పచ్చని ప్రకృతికి, ఆహ్లాదకరమైన పర్యావరణ వాతావరణం కోసం ఏఎమ్మార్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎమ్మార్ డిప్యూటీ హెడ్ చంద్రమౌళి, మైన్ మేనేజర్ కెఎస్ఎస్ మూర్తి, సేఫ్టీ అధికారి సురేష్ బాబు, ఏఎమ్మార్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఆర్బీఐ మండల స్థాయి క్విజ్ పోటీలు

## సత్తా చాటీన తాడిచర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు

మల్హర్‌రావు, జూన్ 26, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్లలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మంగళవారం ఆర్బీఐ ఆధ్వర్యంలో మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో తాడిచర్ల జెడ్పీహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థులైన మేనం నవ్య, బండి అక్షితలు ప్రథమ బహుమతి రూ.5000నగదు ప్రైజ్ మనీ గెలుచుకోగా ఎడ్లపల్లి మోడల్ పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి రూ.4వేలు, రుద్రారం ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయ బహుమతి రూ.3వేలు నగదు ప్రైజ్ మనీ గెలుచుకున్నారు. ప్రథమ బహుమతి గెలుచుకున్న విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు తెలిపారు. ఈక్విజ్ పోటీల్లో తాడిచర్ల, నెద్దతూండ్ల, మల్లారం, వల్లెంకుంట, రుద్రారం, ఎడ్లపల్లి మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులను తాడిచర్ల ప్రధానోపాధ్యాయులు వనపర్తి కుమారస్వామి అభినందించి హర్షం వ్యక్తం చేశారు.



# జిపి భవనాలను రెండు మాసాల్లో పూర్తి చేయాలి

## మంజూరు కాబడిన జీపీలకు రూ.20లక్షల మంజూరు

మహాముత్తారం, జూన్ 26, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నూతనంగా మంజూరు అయిన గ్రామ పంచాయతీ భవనాలను రెండు మాసములలో పూర్తి చేయాలని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యంపిడిఓ, తహాశీల్దార్, నాయబ్ తాసీల్దార్, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని మాట్లాడారు. మండలంలోని కొర్లకుంట, వజినేపల్లి, పోలారం, మహాబూబ్‌పల్లి, నిమ్మగూడెం, సింగంపల్లి, స్థంబభంపల్లి, సింగారం గ్రామ పంచాయతీలకు ప్రతి గ్రామ పంచాయతీకి రూ.20లక్షల చొప్పున మంజూరు అయినట్లు వెల్లడించారు.



# టెక్స్‌టైల్ పార్కులో కుదిరిన కూలీ ఒప్పందం



తంగళపల్లి, ప్రభాతవార్త :

టెక్స్‌టైల్ పార్కులో ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న 2023 సంవత్సరపు బతుకమ్మ చీరల బ్లౌస్ పీస్ వస్త్రాన్ని సంబంధించి పవర్‌లూమ్ కార్మికుల కూలి పెంపు విషయంపై మంగళవారం రోజున టెక్స్‌టైల్ పార్కు యజమానుల సంఘం నాయకులు, సిఐటియు టెక్స్‌టైల్ పార్కు పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకుల మధ్య కూలీ చర్చలు టెక్స్‌టైల్ పార్కులోని ఆఫీసులో జరిగాయి. ఈ చర్చల్లో ప్రస్తుతం మీటర్‌కు 3 రూపాయలు ఉన్న కూలీని 3-70 పైసలకు పెంచుతూ ఒప్పందం జరిగింది. అనంతరం సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ టెక్స్‌టైల్ పార్కులో ఉత్పత్తి అవుతున్న 2023 సంవత్సరం బతుకమ్మ చీరల బ్లౌజ్ పీస్ వస్త్రానికి సంబంధించి కార్మికుల కూలీ గిట్టుబాటు కావడం లేదని, కూలి పెంచాలని గత వారం రోజుల క్రితం యూనియన్ ఆధ్వర్యంలో యజమానుల సంఘానికి వినతిపత్రం అందించడం జరిగిందని నేడు యజమానుల సంఘం నాయకులు కూలి చర్చలు ఏర్పాటు చేయగా, గతంలో ఒక మీటర్‌కు 3 రూపాయలు ఇస్తున్న కూలిని 70 పైసలు పెంచి 3-70 పైసలు కూలిగా ఒప్పందం జరిగినట్లు తెలిపారు. బతుకమ్మ చీరల ఆర్డర్ ప్రారంభమైనప్పటి నుండి ఈ ఒప్పందం అమల్లోకి వస్తుందని ఈ సంవత్సరం మాత్రమే ఒప్పందం అమల్లో ఉంటుందని అన్నారు. కార్మికులు తెలియజేయగానే చర్చలు జరిపి కూలి పెంచిన టెక్స్‌టైల్ పార్కు యజమానులకు సిఐటియు పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ కార్మికులందరి పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్, జిల్లా అధ్యక్షులు కోడం రమణ, జెల్ల సదానందం, కారంపురి మహేష్, శ్రీనివాస్, మహేష్ టెక్ ్టైల్ పార్కు యజమానుల సంఘం అధ్యక్షులు అన్నల్‌దాస్ అనిల్, యెల్ల లక్ష్మినారాయణ, వేణు, లక్ష్మణ్, రాజేశం, సంతోష్, యజమానులు కార్మికులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాల పట్టివేత



**- ఇద్దరిపై కేసు నమోదు**

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా మర్రిగడ్డ గ్రామానికి చెందిన నేరెళ్ళ రాజబాబు నకిలీ పత్తివిత్తనాలు అమ్మడానికి వెళ్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకొని అతని వద్ద నుండి సుమారు 10 కిలోల నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ తెలిపారు. రాజబాబును విచారించగా మర్రిగడ్డకు గ్రామానికి చెందిన ఆరె సాంబ శివారెడ్డి దగ్గర నుండి తెస్తున్నట్లు చెప్పగా ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలు అమ్మినా, సరఫరా చేసినా అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు నష్టం కలిగే విధంగా చేస్తే వారిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. నకిలీ విత్తనాల గురించి ఏదైనా సమాచారం ఉంటే నేరుగా కానీ లేదా 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని డీఎస్పీ తెలిపారు. గతంలో సాంబశివారెడ్డిని పాత కేసుల్లో తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్



**- ఎంపీపీ పడగల మానస**

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల కేంద్రంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బండి జగన్ ఆధ్వర్యంలో ఎంపీపీ పడగల మానస చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. సహాయనిధి చెక్కుల మంజూరు పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మానస రాజు, సర్పంచ్ అనిత రవీందర్, ఎంపిటిసి కోడి అంతయ్య, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, రామాగౌడ్, సద్ద శోభ, నేరెళ్ళ అనిల్‌గౌడ్, మైనార్టీ నాయకులు హమీద్, మహేష్, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ పాలసీ పరిహారం చెల్లింపు



వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ పట్టణానికి చెందిన కాసారపు తిరుపతిగౌడ్‌కు పోస్ట్ ఆఫీస్ పాలసీ పరిహారం చెల్లించినట్లు జిల్లా పోస్టల్ అధికారి పెరుగు దయానంద్ తెలిపారు. తిరుపతి గత అక్టోబర్ నెలలో పోస్ట్ ఆఫీస్ ద్వారా 399 చెల్లించి టాటా గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ యాక్సిడెంట్ పాలసీ తీసుకున్నారు. ఏప్రిల్ నెలలో బైక్‌పై వెళ్తున్న సమయంలో ప్రమాదానికి గురయ్యాడు. దీంతో టాటా పాలసీ పరిహారం కోసం పోస్టాఫీస్ ద్వారా క్లెయిమ్ చేయగా 65 వేలు పొందాడు. ఇవి తనకు ప్రమాద సమయంలో ఎంతో చేయూతనిచ్చిందని తిరుపతిగౌడ్ పేర్కొన్నారు. 399 చెల్లించి టాటా పాలసీ తీసుకుంటే 25 వేలు మొదలు 10 లక్షల వరకు ఆసుపత్రి బిల్లులు, పాక్షిక అంగవైకల్యం, పూర్తి అంగవైకల్యం, మరణానంతరం నామినీకి పరిహారం అందేలా వెసలుబాటు ఉందని, ఈ పాలసీని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా పోస్టల్ అధికారి పెరుగు దయానంద్ పేర్కొన్నారు.

## నేరాలు-దారుణాలు



# గ్రామీణ పేద యువ క్రీడాకారులకు క్రికెట్ కిట్ల పంపిణీ



గోవిందరావుపేట ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని తారక రామ కాలనీలో పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నిరుపేద గ్రామీణ యువ క్రికెట్ క్రీడాకారులకు డాజిల్ స్పోర్ట్స్ అధినేత, మాజీ అంతర్జాతీయ సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు పాలడుగు వెంకటేశ్వర్ రావు రూ.30వేలు విలువ గల క్రికెట్ కిట్టును పంపిణీ చేశారు. గ్రామణీ నిరుపేద క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా డాజిల్ స్పోర్ట్స్ పని చేస్తుందని, తాను పుట్టిన గ్రామంలోని నిరుపేద ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి, వారికి ప్రోత్సాహం అందిస్తూ, వారికి చేయూతగా నిలిచి, మంచి క్రీడాకారులను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శివ, తలశిల రాఘవులు, యువ క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో బహిరంగ వేలం

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో పలు దుకాణాల నిర్వహణకు మంగళవారం ఆలయ ఓపెన్ స్లాబ్‌లో బహిరంగ వేలం నిర్వహించారు. శివపురంలోని 11 నెంబర్ దుకాణానికి గతంలో 3,20,000 లు ఉండగా ఎల్.చంద్రశేఖర్, 4,65,000లకు హెచ్చుపాట పాడి దక్కించుకున్నారు. అలాగే శంకరపురం 29 నెంబర్ దుకాణానికి 1,46,000 ఉండగా 1,80,000 లు హెచ్చుపాట పాడి బి.నవీన్ దక్కించుకున్నారు. అలాగే శంకరపురం 30 నెంబర్ దుకాణానికి 1,40,000లకు ఉండగా, 1,80,000లకు పులి మల్లేశం, కరీంనగర్ దుకాణం నెంబర్ 22/1 ను 2,35,000 లు ఉండగా 3,50,000లకు జి.ఇందిర చింతకుంటవాసి దక్కించుకున్నారు. ఖాళీ నూనె మరియు కాజు డబ్బాలు కాలపరిమితి ఒక సంవత్సరానికి జులై 1, 2023 నుండి జూన్ 30 2024 వరకు పి.నాగరాజు తిప్పాపురం 15-30 ఖాళీ నూనె డబ్బా ఒక్కంటికి 26 రూపాయల చొప్పున, ఖాళీ కాజు డబ్బా ఒక్కంటికి రూ.21 చొప్పున పి.నాగరాజు తిప్పాపురం 12-60కు దక్కించుకున్నారు.

# ఆల్ ఇండియా ఆర్థిక అక్షరాణ్యలా క్విజ్ 2023లో మండల విద్యార్థినుల ప్రతిభ

రుద్రంగి, ప్రభాతవార్త :

రుద్రంగి-చందుర్తి మండల స్థాయి పోటీలలో భాగంగా రుద్రంగి మండలం మానాల జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎస్.లావణ్య, ఎ.మనూష, ప్రథమ బహుమతి సాధించి, జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు మోహన్, ఉపాధ్యాయ బృందం జగపతి రావు, మహేష్, స్వప్న, లక్ష్మినర్సయ్య, కన్నయ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ రమణారెడ్డి ఔదార్యం

తంగళపల్లి, ప్రభాతవార్త :

కటిక పేదరికంలో కిరాయి ఇంట్లో ఉన్న కుటుంబంలో నాడు తండ్రి సోమవారం రోజున తల్లిని కోల్పోయి ఇంటి పెద్ద దిక్కు అయిన ఇద్దరూ చనిపోవడంతో అన్నా చెల్లెలు అనాథలుగా మారిన సంఘటన తంగళపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఈ మేరకు అనాథలుగా మారిన అన్నా చెల్లెలు బత్తిని సాయికుమార్, గాయత్రిలకు సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి దహన సంస్కారాల నిమిత్తం, 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకుల కొనుగోలు నిమిత్తం 1000 రూపాయలు నగదును అందజేశారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడిగల రాజు, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామాగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు బండి జగన్, వార్డు సభ్యులు రెడ్డి పర్శరాములు, క్యారం జగత్ కుమార్, మండల బిఆర్ఎస్ యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నేరెళ్ల అనిల్‌గౌడ్, గంగ అజయ్‌రెడ్డి, తోకల మహేష్ పాల్గొన్నారు.

# దళితబంధు పథకం దరఖాస్తులను ప్రభుత్వ ఆన్‌లైన్ ద్వారా స్వీకరించాలి

రాయపర్తి, జూన్ 27, ప్రభాతవార్త

దళిత బంధు పథకం దరఖాస్తులను ప్రభుత్వ ఆన్‌లైన్ ద్వారా స్వీకరించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో వివిధ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడుత మంజూరు చేసే దళితబంధు పథకం దరఖాస్తులను ప్రభుత్వం తక్షణమే ఆన్‌లైన్ ద్వారా దళిత లబ్ధిదారుల నుండి స్వీకరించాలని, గ్రామ సభల ద్వారా అర్హులను ఎంపిక చేయాలనిడ ఇమాండ్ చేశారు. బీసీ కులాలను ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకం దరఖాస్తుల ఆన్‌లైన్ ద్వారా ఎందుకు స్వీకరించడం లేదని



ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట జక్కి శ్రీకాంత్, రేవులుపనరి సోషలిస్ట్ పార్టీ ఆర్‌ఎస్పీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాసకుమార్, మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ ఇంచార్జి ఎంఆర్‌పిఎస్ ఈరెల్లి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



## వాసవిక్లబ్ రీజియన్ ఉదయాస్తమాన సేవలు..

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 27 ప్రభాతవార్త :

వాసవిక్లబ్ రీజియన్ నాలుగు నుంచి రెండురోజుల ఉదయాస్తమాన సేవలు ఈనెల 24, 25 తేదీ సాయంత్రంవరకు రీజియన్‌లో ఉన్న వాసవి క్లబ్ వరంగల్, వాసవిక్లబ్ కేసీజీఎఫ్ డాక్టర్స్, వాసవిక్లబ్ అభ్యుదయ, వాసవిక్లబ్ ప్రతాపరుద్ర, వాసవిక్లబ్ వర్ధన్నపేట వనిత, వాసవిక్లబ్‌క్వీన్స్ వనిత హన్మకొండలు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలతో ముగిసినట్లు రీజియన్ చైర్మన్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అదనపు కోశాధికారి పుల్లూరి ప్రకాష్ ముఖ్య అతిథిగా విచ్చేసినట్లు తెలిపారు. ఉదయాస్తమాన సేవలలో భాగంగా 12సిమెంట్ బెంచి ప్రజల అవసరార్థం ఉన్న దేవాలయాల్లో, కళాశాలలో పోతన విజ్ఞాన పీఠంలో వేసినట్లు, 60మంది పేద మహిళలకు చీరలు, ధోతిలు ఏడుగురు పేదలకు ఒకనెలా సరిపడా గ్రాసం, జైజవాన్, జైకిసాన్ నినాదం మేరకు ఆరుగురు పేద రైతులు కొంతమందికి వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, పురుగుమందులు, మాజీ సైనికులకు, పోలీస్ అధికారులకు, శాలువా, జ్ఞాపిక, బోకెసన్మానం చేసినట్లు ఈసందర్భంగా ముఖ్య అతిథి పుల్లూరి ప్రకాష్ మాట్లాడుతూ పేదల సేవలో వాసవిక్లబ్‌లు ఉంటాయి అని, అవసరార్థులకు సమాజ హితానికి క్లబ్‌లు సహకరిస్తాయని, జనహిత కార్యక్రమానికి క్లబ్‌లు ముందు వరుసలో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండా సంతోష్, పుల్లూరు కిషోర్, డా.పి.సుధీర్‌కుమార్, బొడ్డ మోహన్‌తోపాటు, క్లబ్ సభ్యులు, మహిళా సభ్యులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఉత్తమ సర్పంచ్‌కు ఘన సన్మానం



రాయపర్తి, జూన్ 27, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న రాయపర్తి గ్రామ సర్పంచ్ గారె నర్సయ్యను వివిధ గ్రామాల సర్పంచ్‌లు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, లేతాకుల సుమతియాదవ్‌రెడ్డి, గజవెల్లి అనంతప్రసాద్, గాదె హేమలత రవీందర్‌రెడ్డి, గూడెల్లి శ్రీలత, శ్రీనివాస్, చెదుపాక కుమారస్వామి పాల్గొన్నారు.

## షాదీఖానాకు మరమ్మతు పనులు ప్రారంభం

రాయపర్తి, జూన్ 27, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని షాదీఖానా మరమ్మత్తు పనులకు రూపాయలు 5లక్షలతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో చేపట్టే పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ



ఉపాధ్యక్షుడు ఎండి నయీమ్, ఎంపిటిసిలు బిల్లా రాధిక సుభాష్‌రెడ్డి, ఐత రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలి

### - జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

కొత్తగూడెం, జూన్ 27 - ప్రభాతవార్త:

18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరినీ ఓటరు జాబితాలో నమోదయ్యే విధంగా రూపొందించిన జాబితా ఏమైనా సవరణలో ఉంటే సరిచూసుకోవాలని పకడ్బందీగాఓటర్ల జాబితా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆదేశించారు. మంగళవారం ఐడీవోసీలో ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, ఎలక్షన్ డీటీలతో ఓటరు జాబితా సవరణలపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఒకటి జనవరి, ఒకటి ఏప్రిల్, ఒకటి జూలై, 1 అక్టోబర్ వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరినీ గ్రామాల వారీగా వార్డుల వారీగా ఇంటింటికీ తిరిగి ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే విధంగా జాబితాలో వారి పేర్లు నిర్ణీత ఫారంలో నమోదు చేయాలని అన్నారు. ఇంటింటి సర్వేలో ఒక ఇంటిలో ఆరు ఓట్లు కంటే ఎక్కువ ఉంటే నిర్ణీత ఫారంలో అధనంగా ఉన్న ఓట్లను నమోదు చేయాలని, ఇది వరకు ఉన్న ఓటర్ల జాబితాలో చనిపోయిన వారి ఓట్లు ఏమైనా ఉంటే సంబంధిత కుటుంబ సభ్యులను సంప్రదించి డెత్ సర్టిఫికెట్ ఆధారంగా వారి పేర్లు తొలగించాలని, అలాగే బూతుల వారీగా ఓటర్లు గనుక మార్పు జరిగితే నిర్ణీత ఫారంలో వారి పేర్లు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, చీఫ్ ఎలక్షన్ నోడల్ ఆఫీసర్ డీఆర్‌డీవో మధుసూదన్ రాజు, ఆర్డీవోలు, మున్సిపల్ కమీషనర్లు, ఈఆర్వోలు, ఏఈఆర్‌వోలు, ఎలక్షన్ డీటీలు పాల్గొన్నారు.



## శాస్త్రీయ ఫలితాల ద్వారా సమజానికి ప్రయోజనం చేకూరాలి

### -కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 27 ప్రభాతవార్త :



శాస్త్రీయ ఫలితాల ద్వారా సమజానికి ప్రయోజనం చేకూరాలి అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ బయో టెక్నాలజీ విభాగం యునైటెడ్ కింగ్‌డం, వేల్స్, అబెర్యస్త్వత్ యూనివర్సిటీ సహకారంతో నిర్వహిస్తున్న మూడురోజుల అంతర్జాతీయ సదస్సు ప్లాంట్ బయో టెక్నాలజీ అండ్ జీనోమ్ ఎడిటింగ్ అడ్వెంక్ట్ ఆచార్యులు ఆచార్య ఎ.సదానందం అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులనుద్దేశించి ప్రసంగించారు. హరితవిప్లవంతో దేశంలో ఆహార కొరత తీరిందని అన్నారు. జన్యుసవరణతో నూతన వంగడాలు ఉత్పత్తిపెరుగుదల సాధ్యం, సాంకేతిక పరిజ్ఞానం ప్లాంట్ బయోటెక్నాలజీతో ఉత్పాదకత, పోషక విలువల పెరుగుదల జరిగిందన్నారు. జన్యుసవరణ ద్వారా జన్యు సంబంధిత వ్యాధుల తగ్గింపు, తొలగింపు సాధ్యం అన్నారు. దీని ద్వారా దేశంలో ఆకలి కేకలను, పోషకాహార లోపాలు భవిష్యత్‌లో తగ్గించడానికి సాధ్యపడుతుందని అన్నారు. మరిన్ని జాగ్రత్తలతో జన్యు సవరణను అమలు చేసినట్లయితే మానవ అభివృద్ధి సంక్షేమం సాధ్యపడుతుందన్నారు. ఈసదస్సులో జీనోమ్ ఎడిటింగ్ రెవల్యూసన్ ఇన్ లైఫ్ సైన్స్ అనే అంశంపై కీలక ఉపన్యాసం చేసిన అమెరిక సంయుక్త రాష్ట్రాల జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య శ్రీనివాసన్ చంద్రసేగరాన్ మాట్లాడుతూ దేశంలో చాపకింద నీరులా ఉన్న సికిల్ సెల్ అనిమియా నరిచేయడానికి తగ్గించడానికి చికిత్స చేయడానికి జీనోమ్ ఎడిటింగ్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ప్లాంట్ బయోటెక్నాలజీ అండ్‌జీనోమ్ ఎడిటింగ్ సావనీర్‌ను విడుదల చేశారు. ఆచార్య ఎ.సదానందం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా ముర్డాక్ యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య ఎంజికె జోన్స్, అబెర్యస్త్వత్ యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య లూయిస్ మూర్, ఆచార్య డైలాన్ ఫిలిప్స్, ఆచార్య హ్యూజోన్స్, రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సంచాలకులు ఆచార్య ఆర్‌ఎం.సుందరం, మలేసియా, మలయా యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య జెన్నిఫర్ హరికృష్ణ, ఆచార్య టి.శ్రీనివాసరావు, ఎన్.రామస్వామి, పి.శ్రీనివాస్, ఎవి.రావు, డా.టి.శాస్త్రీ పాల్గొన్నారు.

## కేయూ కాంట్రాక్టు అధ్యాపకుడిని తొలగిస్తూ ఉత్తర్వులు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 27 ప్రభాతవార్త :

కేయూ క్యాంపస్ వ్యాయామ కళాశాల ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ జె.జేతియాను సస్పెండ్ చేస్తూ విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్‌కు రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ జే.జేతియాపై కొన్ని వర్తాపత్రికల్లో అతనిని పోలీసులు అరెస్టు చేసి జుడిషియల్ కస్టడీకి పంపించినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు ఆచార్య టి.శ్రీనివాసరావు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కండి

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..





ప్రభాతవార్త-హన్మకొండ:
వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 10వ డివిజన్‌లో స్వామి వివేకానంద స్కూల్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ అధ్యక్షుడు శోభన బోయిన కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో 10 మరియు 31వ డివిజన్ న్యూ శాయంపేటలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ మాజీ అధ్యక్షుడు అండ్ కార్పొరేటర్గఆ పోటీ చేసిన అభ్యర్థి అంకేశ్వరపు సురేందర్ స్వగృహంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులకు ఈ తొమ్మిదిన్నర సంవత్సరాల్లో గుర్తుకు రాణి ప్రజలు ఇప్పుడెందుకు గుర్తుకు వస్తున్నారో గమనించాలని అన్నారు. ఈ తొమ్మిదిన్నర ఏండ్లలో ప్రజల దగ్గర నుండి దోచుకోవడం, భూకబ్జాలు చేయడంతోనే వారికి సమయం సరిపోయింది. ఇక ప్రజల కష్టాలు తీర్చడానికి సమయం ఎక్కడ ఉన్నది ఈ బిఆర్ఎస్ నాయకులకి అని అన్నారు. ఉద్యమ పార్టీ నుండి వచ్చాడని ప్రజలు పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు అభివృద్ధి శూన్యమన్నారు. బిఆర్ఎస్ నాయకులు మరోసారి అధికారం చేజిక్కించుకోవడాని కోసం మాయ మాటలతో మిమ్ములను మోసం చేయడానికి మీ ముందుకు వస్తున్నారు. వారు చెప్పే కల్లిబొల్లి మాటలను నమ్మవద్దన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం అధికారంలోకి రావడానికి పార్టీలు ప్రజలను మభ్యపెట్టి హామీలు గుప్పిస్తున్నారు. అధికారంలోకి వచ్చాక విటాని తుంగలో తొక్కుతారు కాబట్టి ప్రజలు గమనించాలని అన్నారు. డివిజన్‌లోని ప్రతి బూత్లో యాక్షన్ ప్లాన్ అమలు చేసి ఎన్నికలకు సిద్ధం కావాలని ఈ 5 నెలలు అత్యంత కీలకమని అన్నారు. డివిజన్లో డివిజన్ కమిటీని వేసి వీలైనంత తొందరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, మాజీ కార్పొరేటర్ నసీం జాహన్, పులి అనిల్ కుమార్, అజీజుల్లా బేగ్, పి రామకృష్ణ, బొమ్మతి విక్రం, మంద రాకేష్, తోట కనక రాములు, ఎన్ ఎల్లయ్య, కనుకంట్ల కృష్ణ, బందారి మురళీ, వెల్దండి రమేష్, చాదగిరి, తిరుపతి, మహేందర్, ప్రకాష్, అశ్విన్, నాగరాజు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి

పర్వతగిరి, జూన్ 27, ప్రభాతవార్త

బూత స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ పార్టీ అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండాగద్దలు నిర్మాణం చేసి పార్టీ గ్రామ స్థాయి నిర్మాణం చేసి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే విధంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పని చేయాలని అన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులను బూత్ స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రావు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు రామచందర్‌తోపాటు అన్ని గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు. పర్వతగిరి ఎంపిటిసి బొట్ల మహేంద్రకుమార్ సోమవారం ఎంపిటిసి సరోజిని చల్చునాయక్ అధ్యక్షులు భాస్కర్, కన్వీనర్ నరకుడు రవీందర్ బీసీ సెల్ అధ్యక్షులు బందెల వెంకన్న, గొడుగు బిక్షపతి, పోకల శంకర్, జిల్లా కనకయ్యా, అక్బర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరివికాసంలో దరఖాస్తు సర్వీసులను వెంటనే మంజూరు చేయాలి



ప్రభాతవార్త- హన్మకొండ:
గిరివికాసంలో దరఖాస్తు చేసుకున్న సర్వీసులను వెంటనే మంజూరు చేయాలని సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. మంగళవారం డైరెక్టర్లు బి.వెంకటేశ్వరరావు, పి.గణపతి, పి.సంధ్యా రాణి, పి.మోహన్‌రెడ్డి, వి.తిరుపతిరెడ్డి, సర్కిళ్ల ఎస్ఈలతో, డీఈలతో ఎంఆర్డీలతో, ఎస్ఏవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమిక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరివికాసంలో దరఖాస్తు చేసుకున్న సర్వీసులను వెంటనే మంజూరు చేయాలన్నారు. విద్యుత్ అంతరాయాలు, బ్రేక్ డౌన్స్, ట్రిప్పింగ్స్ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నియంత్రికల వైఫల్యాలను తగ్గించాలని సూచించారు. నియంత్రికల వైఫల్యాలను తగ్గించాలని, రిపేర్లు, ఆలస్యం కాకుండా చూడాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల తరళింపు డిపార్ట్మెంట్ వెహికల్ లోనే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ సర్కిల్ టోర్నమెంట్ విజేతకు ట్రోఫి అందజేత



ప్రభాతవార్త- హన్మకొండ:

2022-23వ సంవత్సరానికి ఇంటర్ సర్కిల్ టోర్నమెంట్లను నర్విహించగా ఈ ఆట పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ సర్కిల్ ఫుట్‌బాల్, బాస్కెట్‌బాట్, టెబుల్ టెన్నిస్, కల్చరల్, ఆట పోటీల్లో 20 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా సీయండి ట్రోఫిని గెలుచుకుంది. ఈ సందర్భంగా నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, విద్యుత్ భవన్ కార్పొరేట్ కార్యాలయంలో ఉమ్మడి సర్కి ల్ కరీంనగర్ (జగిత్యాల, పెద్దపల్లి, కరీం నగర్)ల ఎస్ఈలు సత్యనారాయణ, సుదర్శన్, గంగా ధర్, చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అన్నమ నేని గోపాల్‌రావు, డైరెక్టర్లు బి.వెంకటే శ్వరరావు, పి.గణపతి, పి.సంధ్యారాణి, పి.మోహన్‌రెడ్డి, వి.తిరుపతిరెడ్డిలకు సియండి చైర్మన్ ట్రోఫిని అందజేశారు.






## పండరిపూర్ సభలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి

ప్రభాతవార్త-హన్మకొండ:
మహారాష్ట్ర సోలాపూర్ జిల్లా, పుండరీపూర్‌లో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావుతో కలసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, సీఎం వెంట మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, సమాచార మంత్రులు, ఎంపిటిసిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులు, ఎమ్మెల్యే

ప్రభాతవార్త- హన్మకొండ:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మహారాష్ట్ర పర్యటనలో భాగంగా మంగళవారం పండరీపూర్ శ్రీ విట్టల్ రుక్మిణి ఆలయంలో మంత్రివర్యులు హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ప్రత్యేక పూజలను బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపునేని నరేందర్, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

రాయపర్తి, జూన్ 27, ప్రభాతవార్త



ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్‌రావు ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండలంలోని సన్నూరు, పెర్కెవేడు, కొత్తూరు, రాయపర్తి, కాట్రపల్లి, తీర్మలాయపల్లి గ్రామాలలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 3వ బ్యాచ్ కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలు ప్రారంభించిన ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ పంజా కల్పన ప్రారంభించారు.

# తెలంగాణ దళిత బాంధవుడు కేసీఆర్

### -మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగరావు

**నర్సంపేట, జూన్ 27, (ప్రభాతవార్త)** తెలంగాణ దళిత బాంధవుడు కేసీఆర్ అని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగరావు అన్నారు. దళితుల అభివృద్ధి సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఒక్కొక్కరికీ 10 లక్షల రూపాయల చొప్పున మన ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దళిత బంధు ప్రవేశపెట్టడం, మరియు ఇచ్చిన మాటను అమలు చేయడం హర్షనీయమైన సాధు నర్సింగరావు అన్నారు. మంగళవారం ఉదయం నర్సంపేట పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మాల మహానాడు జిల్లా కమిటీ అత్యవసర సమావేశం మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి, కోతి విష్ణు, జిల్లా కార్యదర్శి కున్నామల్ల కమలాకర్‌ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సాధు



నర్సింగరావు అధ్యక్షులు మాట్లాడుతూ దళితుల సాధికారత కోసం మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో మేధో మధనం చేసి, దళిత బంధు పథకం లాంటి బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిన కేసీఆర్ తెలంగాణ దళిత బాంధవుడని వారు అన్నారు. మొదటి విడత దళిత బంధు పథకంలో నియోజకవర్గానికి వందమందికి సఫలంగా అమలు జరపడం, మరియు ఈ ఆర్థిక సంవత్సరంలో 118 అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతి అసెంబ్లి నియోజకవర్గానికి 1100 మంది దళిత లబ్దిదారులకు ఒక్కొక్కరికీ 10 లక్షల రూపాయలు ఇవ్వడం అనేది చారిత్రకమైన అంశమని అన్నారు. అలాగే నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గ దళిత సామాజిక వర్గ అభివృద్ధి కోసం నిస్వార్థంగా పని చేస్తున్నారని దళిత ప్రజలు పెద్దికి రుణపడి ఉంటారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో గత 50 సంవత్సరాలుగా పోడు భూమిని సేద్యం చేసుకుంటూ నిరుపేద వర్గాలకు పోడు భూమి పట్టాలు ఇవ్వాలన్నారు.. ఈ సందర్భంగా రెండో విడత దళిత బంధు ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, సాంఘీక సంక్షేమ శాఖమంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్‌కి, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శంకర్, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పత్రి కుమార్, డివిజన్ ఉపాధ్యక్షులు కడగండ్ల అశోక్ రావు, పడిదాం రాజేందర్, కడగండ్ల యాకయ్య, ఆశోధ నర్సింగం, పీసరి రంజిత్ కుమార్, ఈద విజేందర్, బక్కి కుమార్, నాయకులు కోడి కృష్ణాకర్, పీసరి అనిల్ కుమార్, కారు కరణాకర్, కనుకుల బాబు, తదితరులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీల్లో సత్తా చాటిన ఉప్పరపల్లి విద్యార్థులు

**చెన్నారావుపేట, జూన్ 27, (ప్రభాతవార్త)** మండల స్థాయి క్విజ్ పోటీల్లో ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మరోసారి ప్రతిభ చాటుకున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 320 సదస్సు నేపథ్యంలో చెన్నారావుపేటలోని ఎస్‌బిఐ కార్యాలయం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు స్థానిక సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో ఇదే అంశంపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థులు చెలుకలపల్లి సిద్ధార్థ, వెలిదే ఆకాష్, ప్రథమ స్థానంలో నిలిచారు. వీరికి గైడ్ టీచర్‌గా ఆమంచ రవికుమార్, వ్యవహరించగా నగదు రూపాయలు ఐదు వేలతో పాటు ప్రశంస పత్రాలు అందుకున్నారు. అలాగే జల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు రాహుల్, చరణ్‌లు ద్వితీయ స్థానంలో వీరికి గైడ్ టీచర్‌గా డి. అశోక్ వ్యవహరించగా వీరికి రూపాయలు నగదు రూ. 4వేలు అందుకున్నారు. లింగాపురం పాఠశాల విద్యార్థులు ఎన్.సుష్మిత, పి.వినయ్‌లు తృతీయ స్థానంలో నిలువగా వీరికి గైడ్ టీచర్‌గా పరమేశ్వర్, ఉండగా వీరికి నగదు రూపాయలు 3వేలు అందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ మనోజ్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రసన్న, సెంటర్ ఫర్ ఫైనాన్షియల్



లిటరసీ అధికారి నరేష్, ఉపాధ్యాయులు పోలెపెల్లి రవి, వేణుబాబు, సుధాకర్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు. కాగా ప్రథమ స్థానంలో నిలిచిన ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు జులై 4న వరంగల్‌లో నిర్వహించే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# వచ్చే నాలుగు నెలలు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలి : దొంతి

**నెక్కొండ, జూన్ 27, (ప్రభాతవార్త)** వచ్చే నాలుగు నెలలు పార్టీ కోసం కష్టపడి చేయాలని మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చంద్రుగొండ, గొల్లపల్లి, బంజారుపల్లి గ్రామాల్లో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు ఆటపాటలతో ప్రజలు దొంతికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ గిరిజనులకు పోడు కట్టుకోవడానికి ఐదు లక్షల సాయం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు గిట్టుబాటు ధర,



ఆడపడుచులకు రూ. 500లకే గ్యాస్ సిలెండర్, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయడం, భూమి ఉన్న రైతుతో పాటు కౌలు, రైతుకు సంవత్సరానికి 15వేలు, ప్రతి ఎకరాకు సాగునీరు, ధరణి పోర్టల్ రద్దుచేసి, సరికొత్త రెవిన్యూ వ్యవస్థను ఏర్పాటు చేస్తాం అని సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ దొంతి మాధవరెడ్డి పాదయాత్రను కొనసాగిస్తూ గ్రామాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి బక్కి కవిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల నాయకులు ఈదునూరి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

**దుగ్గొండి, జూన్ 27, (ప్రభాతవార్త)** హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి నిరంతరం పోరాటాలు చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్ నియోజకవర్గ ఇంచార్జి మంద రాజు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎంఎస్‌ఎఫ్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పార్లమెంట్‌లో బిల్లులు ప్రవేశపెట్టాలన్నారు. ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. హైదరాబాద్‌లో మందకృష్ణ మాదిగ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ



కార్యక్రమంలో మంద రాజు, వర్లపెల్లి బాబు, కొలగాని రవి, వర్లపల్లి వంశీ కృష్ణ, దీపక్, కొలగాని వంశీ, జన్ను పవన్, పులి రాజు, కృష్ణ, లాండె సాయి పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

# తడిపొడి విధానంతో వరి పంట అధిక దిగబడులు



**నల్లబెల్లి, జూన్ 27, (ప్రభాతవార్త)** అన్నదాతలు వరి పంటలో తడిపొడి పద్ధతి విధానంతో సాగు చేస్తే కీటకాల భారీ నుండి పంట రక్షించుకోవడంతో పాటు అధిక దిగుబడులు పొందవచ్చని మండల వ్యవసాయాధికారి ఆర్.పరమేశ్వర్ పేర్కొన్నారు. మండలంలోని ముచ్చింపుల గ్రామంలోని రైతు వేదికలో స్థానిక సర్పంచ్ బొట్ల సువర్ణ ఎల్లస్వామి అధ్యక్షతన కోర్ కార్బన్ ఎక్స్ సొల్యూషన్ ప్రైవేటు లిమిటెడ్ హైదరాబాద్ వారి నేతృత్వంలో పోతన ఎడ్యుకేషనల్ సొసైటి వరంగల్ వారి ఆధ్వర్యంలో తడి పొడి పద్ధతిలో వరి సాగు గురించి రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రైతులు వరి పంటలు తడిపొడి పద్ధతిలో సాగు చేయాలని దీని వల్ల మిథైన్ అనే విషవాయువు తగ్గించవచ్చని వరిలో నీటిని అధికంగా పెంచడం వల్లనే ఈ విష వాయువు ఉద్భవిస్తుందన్నారు. దీని వల్ల మొక్కకు మొక్కకు మధ్య ఆక్సిజన్ అందక ఈ విషవాయువుతో మొక్క పెరిగి అనర్థాలకు దారి తీస్తుందన్నారు. ఈ విషవాయువుకు స్వస్తి చెప్పాలంటే శాస్త్రీయ పద్ధతిలోని తడిపొడి విధానం అన్నదాతలు అవలంబిస్తే నీటి వృద్ధాను అరికట్టడంతో పాటు విద్యుత్‌ను ఆదా చేయవచ్చని పంట దిగుబడిలో పది నుండి 20 శాతం అధికంగా అన్నదాతలు పొందవచ్చన్నారు. చీడ పీడలు తెగుళ్ళ లేని పంటను పండించి ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించేందుకు ప్రతి రైతు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత కోఆర్డినేటర్ జి.దేవేందర్, వరంగల్ క్లస్టర్ కోఆర్డినేటర్ రసపుత్ర రవీందర్, హన్మకొండ కోఆర్డినేటర్ బి. సంపత్‌రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు. యాజమాన్య పద్ధతిలో రైతులు వరిని సాగు చేస్తే వారికి ఎకరాకు 800 చొప్పున సంబంధిత శాఖ నుండి అందజేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలు వ్యాపార కేంద్రంగా మారాయి

### -ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజుల దోపిడీ



**నర్సంపేట, జూన్ 27, (ప్రభాతవార్త)** ప్రైవేట్ విద్యాసంస్థలు వ్యాపార కేంద్రంగా మారాయని, ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజుల దోపిడీ చేస్తున్నారని టిఎస్ఎంఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు ధరావతు సుభాస్, టిఎస్ఎస్ఎఫ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి భూక్య కళ్యాణ్ అన్నారు. మంగళవారం నర్సంపేట కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో టిఎస్ఎంఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల డివిజన్ కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో విద్య హక్కు చట్టం ప్రకారం అమలు కాకపోగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి బుక్స్ పేర్లతో బట్టలు మరియు అధిక ఫీజులు వసూలు చేయడం జరుగుతుంది. ఇట్టి విషయంపై స్థానిక ఎంఈవో స్పందించి అధిక ఫీజులు అరికట్టించేందుకు లేనిచో టిఎస్ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్కూల్ ముందు ధర్నాలు రాస్తా రోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాటోతు రాజేష్, భూక్యా నవీన్, బోడ సురేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# 28న ములుగు కలెక్టరేట్ ముందు పెన్షనర్ల ధర్నా

**పీఆర్సీ కమీషన్ వేయాలి**
**పెండింగ్ డీఏలు చెల్లించాలి**
**జాక్ కన్వీనర్ గందె జగన్నాథం**
**జాక్ కో కన్వీనర్ తంగళ్లపల్లి రాజయ్య**



**ములుగు, జూన్ 26, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల జాక్ ఇచ్చిన పిలుపుమేరకు ఈ నెల 28న ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెన్షనర్లు నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు జాక్ కన్వీనర్ గందె జగన్నాథం, కో కన్వీనర్ తంగళ్లపల్లి రాజయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లకు బాకీ ఉన్న రెండు కరువు భత్యాలు వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీ కమీషన్ వేయాలని, ఐఆర్ ప్రకటించాలని, అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఈహెచ్ఎస్ వర్తింపజేయాలని, ప్రతి జిల్లాలో వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, పెన్షనర్‌లు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నందున తెలంగాణ ఇన్సెంటివ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమ్యూటేషన 15 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలకు తగ్గించాలని, రూ. 398 నిర్ణీత వేతనంతో పనిచేసిన వారికి ఇంక్రిమెంట్‌లు మంజూరు చేసి పెన్షన్ బెనిఫిట్స్ కల్పించాలని వారు తెలిపారు. హక్కుల సాధన కోసం ప్రతి పెన్షనర్ ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## రైతుబంధు అందించారు అన్నీ బంద్ చేశారు



**నల్లబెల్లి, జూన్ 27, ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నదాతలకు రైతుబంధు అందించి అన్ని బందు చేశారని రాష్ట్రీయ ప్రజాపక్ష రాష్ట్ర అధ్యక్షుడు కొనకటి రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ రైతుబందు పేరుతో ఎకరానికి ఐదువేలు ఇచ్చి ఒక ఎకరానికి దాదాపు ఐదు లక్షల రూపాయల నష్టం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. రైతుబందు ఇచ్చి రుణమాఫీ బంద్, నష్టపరిహారం బంద్, వ్యవసాయ యంత్రాలపై సబ్సిడీలు బంద్ చేయడంతో పాటు అన్నదాతలకు దరణి కష్టాలు తెచ్చి పెట్టాడన్నారు. ఇటీవల ఐకేపీ తదితర ప్రభుత్వ కొనుగోలు సెంటర్లలో అన్నదాతలను కష్టపెట్టుకున్న విషయం ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్నా లక్ష లోపు వ్యవసాయ రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు చేయకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసిఆర్, రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించాలని లేని పక్షంలో రాష్ట్రీయ ప్రజాపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## యూత్ డిక్లరేషన్ క్విజ్‌పోటీలపై అవగాహన

**నల్లబెల్లి, జూన్ 27, ప్రభాతవార్త**
మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ క్విజ్ పోటీలపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కోఆర్డినేటర్ బీమగోని సౌజన్య పాల్గొని మాట్లాడుతూ రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దీనిపై ఇటు రాష్ట్రంలో ఇటు రాష్ట్రంలో అటు దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కువ శాతం ప్రజలు కోరుకుంటున్నారని ఆమె కోరుకున్నారు. అనంతరం మొబైల్‌ఫోన్‌లోని సంబంధిత యాప్‌ను, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జ్యోతి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, పార్టీ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు కొమురారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్య పనులపై సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలి



**దుగ్గొండి, జూన్ 27, ప్రభాతవార్త**
వర్షాకాలంలో పారిశుధ్య పనులపై గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం చేయవద్దని జిల్లా పంచాయతీ అధికారి కల్పన అన్నారు. మండలంలోని గిర్నిబావి, బిక్కాజిపల్లి గ్రామ పంచాయతీ రికార్డులను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ రికార్డులను పూర్తి స్థాయిలో రాయాలన్నారు. వర్షాకాలంలో డ్రైనేజి కాల్వలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. షాపు యజమానులు, కవర్లు, ఎక్కడపడితే అక్కడ వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శిలు వైనాల రాజు, స్పందనలు పాల్గొన్నారు.

## ఖాదర్‌పేటలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి

**చెన్నారావుపేట, జూన్ 27, ప్రభాతవార్త**
మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నోట్‌బుక్స్ పంపిణి చేపట్టారు. విద్యార్థుల యొక్క సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారిని మరింత ప్రయోజకులను చేయాలనే ఉద్దేశంతో పాఠశాల హెచ్ఎం పడిదెం కట్టస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నులు, పలకలు వంటి సామాగ్రిని ఉచితంగా అందించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుబాటులో ఉందన్నారు. విద్యతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నందున విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరంగంటి వెంకటేశ్వర్లు, శ్యామ్‌సుందర్, ఆర్. ఉమాశంకర్, ఈ. నర్సయ్య తదితరులు ఉన్నారు.




# ములుగు వార్త

## వెంకటాపూర్ పాఠశాలలో పుస్తక పఠనం



**వెంకటాపూర్, జూన్ 27, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు గ్రంథాలయంలో పుస్తక పఠనం చేస్తున్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో తొలిమెట్టు, రీడ్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులచే గ్రంథాలయం లో ప్రతిరోజు పుస్తక పఠనం చేయించాలని డీఈఓ ఆదేశం మేరకు ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఓదెల వెణుగోపాల్, నూనె ప్రవీణ్, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమునలు విద్యార్థులచే పుస్తక పఠనం చేయిస్తున్నారు.

## బుచ్చిరెడ్డిపల్లి పాఠశాల పరిశీలన



**నల్లబెల్లి, జూన్ 27, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పఠనోత్సవంలో భాగంగా మండలంలోని బుచ్చిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం నోడల్ అధికారి ఏ.రామస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఏవిధంగా చదవ గలుగుతున్నారు. అర్థం చేసుకుంటున్నారని పరిశీలించినట్లు ఆయన తెలిపారు. రాయగలుగుతున్నారా? క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు చొరవ చూపాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనంను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలని ఆయన సూచించారు. పఠనోత్సవంలో భాగంగా విద్యార్థులు పలు అంశాలపై చదవడాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుల్లో చురుకుగా ఉండటంతో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఎం. శ్రీనివాస్‌తో పాటు తదితరులను ఆయన అభినందించారు. వీరి వెంట సిఆర్‌పి రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ భూములను రక్షించి పేదలకు పంచాలి

**నెక్కొండ, జూన్ 27, ప్రభాతవార్త**
నెక్కొండలోని ప్రభుత్వ భూములు సర్వే నెంబర్ 436, 32లలో గల భూములను రక్షించి పేదలకు పంచాలని నెకొనంకడ మండల ఆర్ఐ నరేందర్‌కు వినతిపత్రం అందించారు. కబ్జాదారులు పేదలు వేసుకున్న గుడిసె వాసులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆయన అన్నారు. వెంటనే రెవిన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు వేయాలన్నారు. ఫ్లైవోవర్ కింద‌ర్ భూమి కోల్పోయిన గుబ్బల నారాయణరెడ్డి, తనయుడు భూబ్బాలయాదవరెడ్డి నష్టపరిహారం పొంది రైతుబంధు కూడా పొందుతున్నాడు. కావున విచారణ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాగ్వర్, దామోదర్, ముస్లిం సంధ్య, సంతోష, సంధ్య, విజయ, ఎల్లమ్మ, 50 మంది పేదలు పాల్గొన్నారు.

# పాడి సంపదపై మక్కువతో క్షీరవిప్లవాన్ని రక్షిస్తున్న ఎన్ఆర్ఐ



### రోజుకు 700 లీటర్ల పాల ఉత్పత్తి

### 30మందికి ఉద్యోగ బృతి కల్పిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న వైనం



**ప్రభాతవార్త- నర్సంపేట:**

రోజు రోజుకు వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయి పశుసందప అంతరిస్తున్న క్రమంలో ఓ ఎన్ఆర్ఐ(సాఫ్ట్‌వేర్ ఉద్యోగి) తన పుట్టిన ప్రాంతంలో పశుసంపదను పోశిస్తూ క్షీరవిప్లవాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో ముందుకుపోతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన దొనపాటి సంతోష్‌రెడ్డి చిన్నతనం నుండి కష్టపడి బిటెక్ పూర్తి చేసి ఉద్యోగ రిత్య అమెరికాలోని డల్లాస్‌లో ఉంటూ 15 సంవత్సరాల నుంచి ఉద్యోగం చేస్తున్నాడు. పుట్టిన ఊరిలో తన తాత సారంపల్లి రాజిరెడ్డి పేరును నిలుపాలనే లక్ష్యంతో ఒక ఆలోచనకు శ్రీకారం చుట్టారు. 2019లో స్వగ్రామానికి వచ్చిన సంతోష్‌రెడ్డి, తన కూతురు హిందు పేరుతో డైరి ఫామ్‌ను నెలకొల్పేందుకు శ్రీకారం చుట్టారు. తనకున్న 15 ఎకరాల వ్యవసాయ భూమిలో సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో పాడిగేదెలను పెంచి పోషించేందుకు షెడ్లను నిర్మించాడు. అదేవిధంగా ఒక ఎకరం భూమిలో పనివారితో పాటు తాను కూడా ఉండేందుకు ఫాంహౌజ్‌ను నిర్మించుకున్నాడు. ఏడాది కాలం పాటు నిర్మాణం పూర్తి చేసి సుమారు వంద పాడిగేదెలను ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించారు. అదేవిధంగా పౌల్ట్రీ ఫామ్‌ను సైతం నెలకొల్పి నిర్వహిస్తున్న క్రమంలో కరోనా మహమ్మారి రెండు సంవత్సరాలు ఉండటంతో సంతోష్ సుమారు కోటి రూపాయల పైన నష్టాన్ని చవిచూశారు. అయినప్పటికి మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ మరో కోటి పెట్టుబడి పెట్టి 150 పాడిగేదెలను తెప్పించారు. ఈ గేదెలను మహారాష్ట్ర, గుజరాత్, హర్యాణ ప్రాంతం నుంచి ముర్రో, జాఫ్ర, బిన్ని, మిని జాతలకు చెందిన ఒకో గేదెను రూపాయలు లక్ష పెట్టి కొనుగోలు చేసి దిగుమతి చేయించారు. అదేవిధంగా ఆంధ్ర ప్రాంతంలోని పొంగలూరు, చిందూరు ప్రాంతాల నుంచి హెచ్ఎఫ్ రకం జెర్సీ ఆవులను 50కి పైగా తెచ్చారు. వీటికి ఆహారం కోసం తనకు ఉన్న పది ఎకరాల వ్యవసాయ భూమిలో ఆస్ట్రేలియా దేశం నుంచి రెడ్‌నెఫియన్, సూపర్‌నెఫియన్ అనే గడ్డి జాతి మొక్కలను పెంచుతూ వీటిని ఆహారంగా వేస్తున్నారు. అదేవిధంగా ఎండు వరిగడ్డిని సైతం మన ప్రాంతంలోని రామప్ప, పాఖాల, ఆయకట్టు ప్రాంతాలతో పాటు పరకాల, వర్ధన్నపేట ఏరియాల నుంచి ట్రాక్టర్లలో తెచ్చి నిల్వ చేస్తున్నారు. సుమారు 200లకు పైగా ఉన్న గేదెలు, ఆవులకు రోజుకు ఒక ట్రాక్టర్ పచ్చగడ్డి, ఎండుగడ్డిని ఆహారంగా వేస్తున్నారు. వీటిని నిర్వాహణ కోసం బీహార్ ప్రాంతం నుంచి 15 నుంచి 20మంది పనివాళ్లను పెట్టుకోగా స్థానిక గ్రామానికి చెందిన పది మంది పాలేరులను పనిలో పెట్టుకున్నాడు. ఇలా వీరందరు ఉదయం నుంచి సాయంత్రం వరకు వీటి పర్యవేక్షణలోనే ఉంటారు. ప్రతి రోజు ఉదయం 350 లీటర్లు సాయంత్రం 350 లీటర్ల పాలు ఆటో ట్రాలీలో క్యాన్‌లలో నింపుకొని వరంగల్, హన్మకొండ ప్రాంతాలలో విక్రయిస్తుంటారు. ఎలాంటి కల్తీ లేకుండా చుక్క నీటిని సైతం పాలలో కలుపకుండా లీటర్‌కు రూపాయలు 70 చొప్పున విక్రయిస్తుంటారు. దీనికి తోడు మరో 15 ఎకరాలలో వ్యవసాయం చేస్తూ రోజుకో 20 నుంచి 30మంది మహిళా కూలీలకు పని కల్పిస్తున్నారు. ఈ విధంగా కష్టపడుతూ పశు సంపదతో పాటు పాల ఉత్పత్తిని చేపట్టి క్షీరవిప్లవాన్ని గక్షిస్తున్న ఎన్ఆర్ఐ సంతోష్‌రెడ్డి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఈ ఫామ్ హౌజ్‌ను చూడటానికి జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వారు పర్యవేక్షిస్తున్నారు.

### పర్యవేక్షణ కోసం ప్రత్యేక డాక్టర్ నియమకం....

ఫామ్ హౌజ్‌లో ఉన్న గేదెలు, ఆవులను సంక్షేమం కోసం ఓ ప్రత్యేకమైన వెటర్నరీ డాక్టర్‌ను నియమించారు. డాక్టర్ మనీష్ ఫామ్‌హౌజ్‌లోనే నివాసం ఉంటూ ప్రతి రోజు ఉదయాన్నే గేదెలను పర్యవేక్షిస్తూ వాటికి కావాల్సిన టీకాలను, టాబ్లెట్లను ఇస్తూ ఎలాంటి ఆహారం ఇవ్వాలో చూసుకుంటున్నారు. గేదెలలో గర్భం దాల్చిన వాటిని గుర్తించి వాటిని ప్రత్యేక షెడ్‌లో ఉంచి పర్యవేక్షిస్తుంటారు. అదేవిధంగా ఆవులకు సైతం ఎలాంటి జబ్బులు రాకుండా తగిన చర్యలు తీసుకుంటూ ఉంటారు.

### తాత రాజిరెడ్డి స్ఫూర్తితోనే....

గ్రామంలో 1970లో సర్పంచ్‌గా కొనసాగిన సారంపల్లి రాజిరెడ్డి గ్రామాభివృద్ధి కోసం ఎంతో పాటుపడ్డారని వ్యవసాయాన్ని కూడా ఎంతో శ్రద్ద చూపేవాడని చిన్న తనంలో తమను వ్యవసాయ బావి వద్దకు తీసుకుపోయి, ఆవులు, గేదెలను గడ్డిమేపించేవాడని సంతోష్ తెలిపారు. నన్ను తన తమ్ముడిని ఉన్నత చదువులు చదివించి అమెరికాకు పంపగా తాము సాఫ్ట్‌వేర్ వృత్తిలో కొనసాగుతున్నామని ఈ క్రమంలో ఒకానోక సందర్భంలో తన తాత జ్ఞాపకార్ధం గ్రామంలో ఏదో ఒక పరిశ్రమను నెలకొల్పి పలువురికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఈ రంగాన్ని ఎంచుకున్నట్లు సంతోష్ తెలిపారు. సుమారు మూడు కోట్ల పైన పెట్టుబడి పెట్టానని లాభాల బాట ఎలా ఉన్నా గ్రామంలో సుమారు 50మందికి పని కల్పిస్తూ వ్యవసాయ రంగంతో పాటు పాడి సంపదను కూడా పరిరక్షిస్తున్నాననే సంతోషం నాలో ఉందన్నారు. ప్రభుత్వం తనకు సబ్సిడీ ఇచ్చి సహకరిస్తే ఇంకా అదనంగా గేదెల సంఖ్యను పెంచుతానని అదేవిధంగా విజయ డైరి వారు పాల రేటును పెంచితే ఇంకా ఉత్పత్తిని పెంచుతానని సంతోష్ పేర్కొన్నారు. తాను అమెరికాలో ఉన్నప్పటికి వరుసకు తన సోదరుడైన దొనపాటి రవీందర్‌రెడ్డి సహకారంతో ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకుపోతున్నానని భవిష్యత్‌లో కూడా క్షీరవిప్లవాన్ని రక్షించడం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.



# ప్రతి కార్యకర్త యుద్ధ సైనికుల్లా పనిచేయాలి



**మరిపెడ, జూన్27, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ ప్రతి కార్యకర్త యుద్ధ సైనికుల్లా పనిచేసి రానున్న ఎన్నికల్లో సిఎం కేసీఆర్‌కు తిరిగి పట్టం కట్టాలని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని నవీన్‌రావు అతిధిగృహంలో వ్యాపార సంఘం నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రతి కార్యకర్తను కంటికరెప్పలా కాపాడు కుంటామన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ ఆహార్నిశలు కృషిచేస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా వినూత్నరీతిలో సంక్షేమ పథకాలను మనరాష్ట్రంలో అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. రెండవ విడుత దళితబంధు అమలు చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. సకాలంలో రైతులకు రైతుబంధు అమలుచేసి వారికి అండగా నిలిచామన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకుల మాయమాటలు ఓటర్లు ఎవరు నమ్మొద్దన్నారు. ప్రతి ఓటరుకు అందుబాటులో ఉండి సేవ చేసే నాయకున్ని నేను అని, మంత్రిగా పనిచేసిన సమయంలో కూడా నా స్వగ్రామమైన ఉగ్గంపల్లిలోని మచ్చుతండాలో ఉండి ప్రజలకు సేవ చేశానన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, హాకచైర్మన్ మచ్చ శ్రీనివాస్, మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, రామడుగు అచ్చుత్‌రావు, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, మున్సిపల్ చైర్మన్ సిందూరరవి, వైస్‌చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజి ఎంపిపి వెంకన్న, మాజి జెడ్పిటిసి మాణిక్యం, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల నాగేశ్వర్‌రావు, మచ్చ వెంకటనర్సయ్య, గాదె అశోక్‌రెడ్డి, వార్డుకౌన్సిలర్‌లు, వ్యాపారవేత్తలు, బిఆర్ఎస్ నాయకులు మహిపాల్, రవి, రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జఫర్‌గడ్ పెద్దచెరువు ఆన్‌లైన్ రిజర్వాయర్‌తో రైతులకు లాభం

### ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



**జఫర్‌గడ్, జూన్ 27 ప్రభాతవార్త :**

జఫర్‌గడ్ పెద్దచెరవు ఆన్‌లైన రిజర్వాయర్ కావడం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఆర్యవైశ్య ఫంక్షన్‌హాల్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జఫర్‌గడ్ పెద్దచెరువు ఆన్‌లైన్ రిజర్వాయర్ మంజూరు చేస్తూ ఆరుకోట్ల ఇరవై లక్షల రూపాయల పరిపాలన అనుమతులు వచ్చినట్లు తెలిపారు. జఫర్‌గడ్ పెద్దచెరువు ఆన్‌లైన్ రిజర్వాయర్ అవడంతో పంట పొలాలు సస్యశ్యామలం అవుతాయని తెలియచేశారు. నియోజకవర్గంలో సాగునీరు లేని ప్రాంతం జఫర్‌గడ్ ఒకటి ఉందని, శాశ్వత ప్రాతిపదికన సాగునీరు రావడంకోసం ఉప్పుగల్లు రిజర్వాయర్ ఉన్నదని, కెనాల్ కాలువ చెరువు మీదనుంచి వెళ్లుతుందని, పెద్దచెరువును ఆన్‌లైన్ రిజర్వేషన్ అనుమతి ఇవ్వడం తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కార్ణకర్‌రావు, ఎంపీటీసీ పార్టీ జిల్లా నాయకులు మోహన్‌రావు, రాజేష్‌నాయక్, పెద్దిరెడినడ, అయోధ్య సుధాకర్ బాబు, రవి, సర్పంచ్ జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# 2022-23వానాకాలం లక్ష్యాలను పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం జిల్లాలోని రైస్‌మిల్లర్లు సంబంధిత అధికారులు అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి వానాకాలం లక్ష్యంపై జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022-23 వానకాలం సీజన్‌లో 1,11,932మెట్రిక్ టన్నుల దిగుమతి అయ్యిందని, ఇప్పటివరకు 935ఏసీకెలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మిగిలిన 1649ఏసీకెలు బియ్యం లక్ష్యం వెంటనే మిల్లుల టన్నేజీ ప్రకారం పెట్టాలని సూచించారు. జిల్లాలో బాయిలర్, రా రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన ప్రతీరోజు లక్ష్యాలను పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారిణి ఎం.రోజారాణి, సివిల్ సప్లయ్ డీఎం సంధ్యారాణి, డీటీసీఎస్ శ్రీనివాస్, దేవా, రైస్‌మిల్లు సంఘం అధ్యక్షులు పజ్జూరి జయహరి, బెలిదే వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, మిల్లర్లు పాల్గొన్నారు.

# క్విజ్‌పోటీలలో మేడపల్లి విద్యార్థుల ప్రతిభ

**నల్లబెల్లి, జూన్ 27, ప్రభాతవార్త**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన క్వీజ్ పోటీలలో మేడపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న మేరుగు చందన, మేరుగు వైష్ణవిలు ప్రతిభ ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలూరి రాంచంద్రు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్. కళ్యాణ్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలో ఆయా అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించగా ఈ పోటీలలో 24మంది విద్యార్థులు పోటీ పడినట్లు అందులో మేడపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని వీరికి ప్రశంస పత్రాలతో పాటు ఐదు వేల రూపాయల నగదు పారితోషకం నిర్వాహకులు అందజేశారన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, ఎస్ఎంసీ చైర్మన్ ప్రశాంత్, అశోక్, మేడపల్లి, రాంపూర్ జంట గ్రామాల సర్పంచ్‌లు చింతపట్ల సురేష్, లావుడ్య తిరుపతిలు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రమేష్, ప్రత్యూష, పాల్గొన్నారు.



# మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్

### పది లక్షల మంది బూత్ కార్యకర్తలు సిద్ధం
### 2024 ఎన్నికలకు బిజెపి పార్టీ సంసిద్ధం
### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



**వరంగల్ జూన్27 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సుమారు పది లక్షల మంది బూత్ కార్యకర్తలతో సిద్ధంగా ఉండాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించిన లైవ్ కార్యక్రమం వరంగల్ తూర్పు బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు తూర్పు బిజెపి శ్రేణులతో కలిసి వీక్షించారు. ఈ సంధర్బంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ రానున్న 2024లో జరిగే శాసనసభ ఎన్నికలకు అధికార పార్టీకి ధీటుగా ఎదురుకోడానికి సిద్దంగా ఉండాలని అన్నారు. విపక్షాలు అన్నీ ఏకమై నరేంద్ర మోడీపైకి తిరుగుబాటుకు సిద్దంగా ఉన్నారని ఎసి గదుల్లో కూర్చుని ఆదేశాలు జారీచేసే వాళ్లం కాదని ప్రజలకోసం నిత్యం యుధ్ధానికి సిద్దంగా ఉన్న కమల ధళం సైనుకులమని అన్నారు. ప్రతి బూత్ సభ్యుడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుపోయి అవగాహన కల్పించాలని రానున్న రోజుల్లో బిజెపి అధికార పగ్గాలు చేపట్టనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, జిల్లా ఉపాధ్యాక్షులు ఎరుకల రఘునారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి భైరి శ్యాం సుందర్, 32వ దివిజన్ అధ్యక్షులు ఒంటెల ప్రసాద్, భైరి నాగరాజు, కుసుమ శ్రీనివాస్, పుప్పాల రాహుల్, శరత్, అవినాశ్, తదితరులు పాల్గొన్నారు.




# నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు

### తెలంగాణ రాష్ట్ర చైర్మన్ పురుషోత్తం రెడ్డి



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
తెలంగాణ మ్యారేజ్ లింక్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్(టీ-ఎమ్మెల్యే) రీగార్డ్ నెంబర్- ఏ6/ 2011 వరంగల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కే.పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ నూతన కార్యవర్గంలో ఎన్నికైన వారిలో తూర్పు జోనల్ అధ్యక్షులుగా యెలిశెట్టి వెంకటనారాయణ, జిల్లా అధ్యక్షులుగా ఆడెచర్ల నాగరాజు, కార్యదర్శి మామిడి రమేష్, గౌరవ అధ్యక్షునిగా మాదాసు పరమాత్మ, వైస్ ప్రెసిడెంట్ బండి లలిత, సహాయ అద్యక్షులుగా యెలిశెట్టి వెంకటనారాయణ, జిల్లా అధ్యక్షులుగా ఆడెచర్ల నాగరాజు, కార్యదర్శి మామిడి రమేష్, గౌరవ అధ్యక్షునిగా మాదాసు పరమ్తామ, వైష్ ప్రెసిడెంట్, బండి లలిత, సహాయ అధ్యక్షులు ఆకుల రమేష్, జైంట్ సెక్రటరీ బాసని పద్మనాభం, సహాయ కార్యదర్శి కందగట్ల శాంత, ప్రచార కార్యదర్శి వెలుదండి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా సుమన్‌రాజ్‌కుమార్, రామకృష్ణ తదితరులు ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మ్యారేజ్ లింక్స్ వెల్ఫేర్ అసోసియేషన్, చైర్మన్ కే.పురుషోత్తంరెడ్డితో పాటు పలువురు ప్రముఖులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# మానవత్వం మంటగలిసిన వేళ

### మురుగు కాలువలో ఐదు నెలల ఆడ శిశువు
### మానవ హృదయాలను కదిలించిన దృశ్యం

**భమదేవరపల్లి జూన్27 ప్రభాతవార్త:**
కలికాలంలో మానవత్వం మంటగలిసిన వైనం ఇది ఆడ పిండం అని మురికి కాలువలో వదిలారా క్షణికావేశంలో ఆడకూతురుని మానవ రాక్షసుడు సుఖం కోసం వదిలిన ఫలితమా అని మానవ హృదయాలను కదిలించిన దృశ్యం తల్లి గర్భంలో ఉండాల్సి న ఆడపిండం మురుగు కాలువలో ఉండటం కదు సోచనీయమని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ గర్భ నిరోధక ప్రవేశపెట్టిన చట్టాలను తుంగలో తోక్కి నిండు పసి ప్రాణాలను మురుగు కాలువలో పారవేయడం స్థానికులను కలిసివేసింది. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారింది. మానవ మృగాలు క్షణికావేశానికి లోనై గర్బంధాల్సి అనంతరం గర్భంలో ఆడ శిశువుఉన్నదని తెలిసి తల్లి బిడ్డల్ని వేరు చేశారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్థానికులు ఆడ శిశువు మృదేహాన్ని గుర్తించిన వెంటనే ముల్కనూర్ ఎస్సై మహేందర్ సంఘటన స్థలానికి చేరుకొని ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలను ద్వారా విచారణ మొదలుపెట్టి ఆడ శిశువు మృతి దేహాన్ని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తతరలించారు.





# అంబెడ్కర్ సంఘ నాయకునికి ఘనంగా సన్మానం

**ఎల్కతుర్తి జూన్27 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో స్థానిక అబెడ్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన మేకల చేరాలుకు మండల అంబేద్కర్ సంఘం నాయకులు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అంబాల ఆనంద్ అధ్వర్యంలో శాలువాతో సన్మానించి అతని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ఎలుకతుర్తి మండల అధ్యక్షులు అంబాల ఆర్య రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల సుమన్, జయంతి ఉత్స వాల కమిటీ మాజీ అధ్యక్షుడు అంబాల కార్తీక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల స్వామి, నరేష్, రాజ్ కుమార్, ప్రమోద్ బోయాజ్ పాల్గొన్నారు.

# ఎస్‌బిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు



**ఎల్కతుర్తి జూన్27 ప్రభాతవార్త:**
మండల కేనందంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో సోమవారం భీమదేవరపల్లి, కమలాపూర్, ఎల్కతుర్తి, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విధ్యార్ధిని విధ్యార్థులకు ఆర్బిఐ ఆదేశాల మేరకు ఎల్కతుర్తి ఎస్‌బిఐ బాంక్ మెనేజర్ ఉమామహశ్వర్ రావు క్విజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11 పాఠశాలల పిల్లలు హాజరైనట్లు వార్తలు ఫీజు పోటీలలో అత్యదికంగా మార్కులు సాధించిన తొమ్మదో తరగతి శివ నందిని తొమ్మిదో తరగతి 5వేలు, మొదటి విన్నర్‌గా ప్రకటించారు. రెండవ బహుమతి 3వేలు టెన్త్ క్లాస్ అశ్విత సాయి, తొమ్మిదో తరగతి అభరామ్, అశోక్ కుమార్, మూడవ మహుమతి వెయ్యి రూపాయలు వర్షిలకు అందజేశారు. ఈ క్విజ్ పోటీలకు సెంటర్ ఓ ఆర్డినేటర్‌గా మండల విధ్యాధకారి ఈసరి రవిందర్ వ్యవహరించారు. యూనిఫ్ లేటర్‌గా కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ అనితా దేవి, అనురాధా పాఠశాల అధ్యాపకులు ఎస్‌బిఐ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలపై సందేహాలను నివృత్తి చేసుకోవాలి



**మహబూబాబాద్, జూన్27, ప్రభాతవార్త** జిల్లాలో 1143బ్యాలెట్ యూనిట్లు, 886కంట్రోల్ యూనిట్‌లు, 870వివి పాట్‌ల పరిశీలన కార్యక్రమం ఏర్పాటు చేసినందున ప్రజాప్రతినిధులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. మంగళవారం ఈవీఎం గోడౌన్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పరిశీలన కార్యక్రమ ఏర్పాట్లను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పదిరోజులు పాటు జరిగే ఈ కార్యక్రమం ప్రతిరోజు ఉదయం 9గంటల నుండి రాత్రి 7గంటల వరకు కొనసాగుతుందని ప్రజాప్రతినిధులు విచ్చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఎన్నికల విభాగ తహాశీల్దారు రాఘవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నుండి ఎండి.పాషా, కాంగ్రెస్ నుండి రజినికాంత్, బిజెపి నుండి మల్లయ్య, సిపియం నుండి రాజమౌళి, సిపిఐ నుండి పెరుగు కుమార్, నవీన్, వైఎస్ఆర్‌సిపి నుండి రాములు, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 30న జిల్లాకు కేటిఆర్ రాక

**మహబూబాబాద్, జూన్27, ప్రభాతవార్త**
జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు ఈ నెల 30న రాష్ట్ర ఐటి, పరిశ్రమల, మున్సి పల్ వ్యవహారాల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శశాంక మంగళవారం ఏర్పాట్లను అధికారులతో కలసి పరిశీలించారు. మున్సి పల్ కార్యాలయం వద్ద రూ.50కోట్లతో చేపట్టనున్న మున్సిపాలిటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన పనుల ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. రూ.4.60కోట్లతో నిర్మించిన వెజ్ అండ్ నాన్‌వెజ్ మోడల్ మార్కెట్ ప్రారంభోత్స వ పనులను, రామచంద్రపురం కాలనీలో ఎ నుండి వై వరకు 200 రెండు పడకల గదుల ఇండ్ల నిర్మాణ బ్లాకు పనులు ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఎన్‌టిఆర్ స్టేడియాన్ని సందర్శించి సభాస్థలి ఏర్పాట్ల పనులను అధికారులతో, భద్రత పనులను పోలీస్‌శాఖ అధికారులతో సమీక్షించారు. బోజనాల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పి చెన్నయ్య, జెడ్పీసీఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, ఆర్డిఓ కొమురయ్య, కార్యక్రమ నిర్వహణ నోడల్ అధికారులు సూర్యనారాయణ, సుధాకర్, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఎర్రయ్య, సిఐలు సతీష్, ఫణిధర్, కమీషనర్ ప్రసన్నరాణి, రంజిత్‌కుమార్, అనిల్‌కుమార్, పంచాయతీ అధికారి నర్మద, తహాశీల్దారు ఇమ్మానియేల్ పాల్గొన్నారు.



# వైష్ణవి స్కూల్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం**



జనగామ, జూన్ 27 ప్రభాతవార్త :
ఫైర్ సేఫ్టీలేని వైష్ణవి స్కూల్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ స్టేషన్ ఫైర్ అధికారి మధుకర్‌కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పిర్యాదు చేసినట్లు జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో గత సంవత్సరం నుంచి వైష్ణవి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులులేకుండా అక్రమంగా విచ్చలవిడిగా సోషల్‌మీడియా, కరపత్రాలలో తప్పుడు సమాచారం అందించి విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసగించి అక్రమంగా ఫీజులు వసూలు చేసిందని ఆరోపించారు. జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న శ్రీచైతన్య, టెక్నో కరికులంతో వైష్ణవి యాజమాన్యంపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. రాష్ట్రం ఏర్పాటు అయ్యాక ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని, కార్పోరేట్ స్కూల్స్ విచనచలవిడిగా అనుమతులు పొందాయని ప్రభుత్వం కార్పోరేట్ స్కూల్స్‌కు కొమ్ముకాస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. జిల్లాలో ప్రైవేటు స్కూల్స్ ప్రభుత్వ నియమ నిబంధనలను ఖూనీ చేస్తుంటే అధికారుల చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని అన్నారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు అనుమతులు లేని స్కూల్స్‌పై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండచేశారు. సమావేశంలో వికాస్, మహేందర్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

**- ఆర్యభట్ట స్కూల్‌పై క్రిమినల్‌కేసు నమోదుచేయాలి..: ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఐఐటీ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఆర్యభట్ట స్కూల్‌పై డీఈవోకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్ ఆరోపించారు. జీవో 01, 91,376లకు విరుద్ధంగా ఐఐటీ పేరుతో అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా పుస్తకాలు వ్యాపారం చేస్తున్నారని, చట్టానికి విరుద్ధంగా పెట్టిన ఐఐటీ బోర్డులను చింపేశారు. విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని మండిపోయారు. వెంటనే జిల్లా విద్యాశాఖాధికారి విచారణకు జరిపి ఆర్యభట్ట స్కూల్‌పై క్రిమినల్‌కేసు నమోదు చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో నాయకులు వికాస్, మహేందర్, నితిన్ పాల్గొన్నారు.

# సంపూర్ణ దేశ సమగ్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



రఘునాథపల్లి, జూన్ 27 ప్రభాతవార్త :
సంపూర్ణ దేశ సమగ్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని, కేంద్రంతోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య ధీమా వ్యక్తంచేశారు. మండలంలోని పలువురు సీనియర్ కాంగ్రెస్‌నాయకులు దొమ్మాటి సాంబయ్యను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వారి సలహాలతోపాటు సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర స్థాయిలో అన్ని వర్గాలకు అనుగుణంగా సుస్థిర పాలన అందించే సత్తా కాంగ్రెస్ పార్టీకి ఉందని గుర్తించిన ప్రజలు కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలకు చరమగీతం పాడటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. లిక్కర్ స్కాంలో ఇరుక్కున్న కవితను కాపాడుకోవడానికి అటు కేసీఆర్, ఇటు కేటీఆర్ బీజేపీతో లోపాయకారి ఒప్పందం కుదుర్చుకున్నారని, బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలకు అర్థమైందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టాలనే లక్ష్యంతో నాయకులు, కార్యకర్తలు అంకిత భావంతో కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రాపోలు రాంమ్మూర్తి, ఇబ్రహీంపాషా, యాదగిరి, వెంకటయ్య, నాగేష్, నాయక్, కదారిరవి, వెంకటొఒడ్డి, మల్లాజీ, భాస్కర్, మహేందర్‌రెడ్డి, కుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాల గదిని సీజ్ చేసిన నోడల్ అధికారి



స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 27 ప్రభాతవార్త :
డివిజన్‌కేంద్రంలోని అక్షర ప్లానెట్ స్కూల్ని జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం మండల నోడల్ అధికారి అజామోహినుద్దీన్ మంగళవారం తనిఖీ చేసి పాఠశాల పరిధిలో పుస్తకాలు అమ్మడానికి భద్రపరిచిన గదిని సీజ్ చేయడం జరిగింది. ఈసందర్భంగా అజమోహినుద్దీన్ మాట్లాడుతూ మండలకేంద్రంలో హైదరాబాద్ హైవే రోడ్డు వైపుగల అక్షర ప్లానెట్‌స్కూల్‌కు జిల్లా విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేవని, సంబంధిత పాఠశాల యాజమాన్యం ఎట్టిపరిస్థితుల్లో పాఠశాలను నడుపకూడదని, అడ్మిషన్లు తీసుకోరాదని సూచిస్తూ, పాఠశాలలో మంగళవారం హాజరైన విద్యార్థిని విద్యార్థులను ఇండ్లకు పంపించడం జరిగిందన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాలలకు పంపించే ముందు పాఠశాలలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా లేవా అని సరిచూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. ఒకవేళ ఆ పాఠశాల మూసివేస్తే తల్లిదండ్రులు పూర్తి బాధ్యులు అవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది గిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 29న కురుమసంఘం ఆధ్వర్యంలోబోనాల సమర్పణ



జనగామ టౌన్, జూన్ 27 ప్రభాతవార్త :
జనగామ పట్టణంలోని స్థానిక జనగామ కురుమసంఘం భవనంలో ఏర్పాటు చేసిన పట్టణ కార్యవర్గ సమావేశంలో పట్టణ అధ్యక్షులు బాల్దె మల్లేశం అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ ఈనెల 29న (గురువారం) తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని శ్రీబీరప్ప కామరతి దేవుళ్లకు బోనాలు సమర్పించే కార్యక్రమం ఉన్నందున ప్రతీ ఒక్క కురుమ కుల బాంధవ్యులు బోనాలతో మధ్యాహ్నం ఒంటిగంటకు బయలుదేరి డోళ్ల బృందంతో కళాకారుల విన్యాసాలతో సమూహంగా బీరప్ప దేవాలయానికి చేరుకోవాల్సిందిగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధానకార్యదర్శి జూకంటి శ్రీశైలం, కోశాధికారి కేమిడి ఉపేందర్, గౌరవ అధ్యక్షులు మోటె దేవేందర్, ఉపాధ్యక్షులు దయ్యాల శ్రీనివాస్, జెట్ట యాదగిరి, మోటె మధు, క్రరెరాములు, బాల్దె సత్తయ్య, సహాయ కార్యదర్శి దేవర ఉపేందర్, కడకంచి మల్లేశ్, జూకంటి మధుసూదన్, మంగ సిద్దులు, మంగ శ్రీశైలం, సలహాదారులు కడకంచి మధుసూదన్, కార్యవర్గ సభ్యులు కళ్లెపెల్లి నర్సింహులు, బండ సందీప్, క్రరె సిద్దులు, బాల్దె యోగేష్ తదితరులు పాల్గొన్నారు.




## రెగ్యులర్ కానీ అధ్యాపకులకు అండగా ఉంటాం

**-టీచర్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి**



జనగామ, జూన్ 27 ప్రభాతవార్త :
రెగ్యులర్ కానీ అధ్యాపకులకు అండగా ఉంటామని టీచర్ ఎమ్మెల్సీ నర్సి రెడ్డి తెలిపారు. స్థానిక ధర్మకంచ జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మంగళవారం విచ్చేసిన టీచర్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కళాశాలలో అడ్మిషన్ల విధానం, విద్యార్థుల సంఖ్య విద్యార్థులకు కళాశాలలో కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, అధ్యాపకుల వివరాలు ఏవిధంగా ఉన్నాయో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టరన వస్కుల శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ కళాశాలను రక్షించుకోవల్సిన బాధ్యత నేడు అధ్యాపకులపై ఉందని, విద్యార్థులకు మెరుగైన విద్యను, సౌకర్యాలను అందించాలని సూచించారు. ఇటీవలే కాంట్రాక్టు లెక్చరర్లుగా పనిచేసి రెగ్యులర్ అయిన అధ్యాపకులను అభినందించారు. ఇంకా కొన్ని కారణాలతో రెగ్యులరన గాని కాంట్రాక్టు లెక్చరర్స్ విజ్ఞప్తి మేరకు స్పందించిన ఎమ్మెల్సీ త్వరలోనే మిగిలిన వారిని రెగ్యులర్ చేసే విధంగా సీఎం, విద్యాశాఖమంత్రి, ఇంటర్ అధికారులతో మాట్లాడి రెగ్యులర్ అయ్యేవరకు అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, కార్యదర్శి కనకయ్య, కళాశాల అధ్యాపకులు డాక్టర్ వరూధిని, శ్రీకాంత్‌రెడ్డి, ఇశ్రాత్‌భాను, షహనాజ్, ముక్తాదిర్, రవిప్రసాద్, ప్రియదర్శిని, రేఖ, ఇంతియాజ్ పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ అవగాహన సదస్సు



కొడకండ్ల, జూన్ 27 ప్రభాతవార్త :
మండలంలోని గిర్నితండా గ్రామంలో మంగళవారం రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ అవగాహన కార్యక్రమాన్ని పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ గురించి స్థానికంగా క్రికెట్ ఆడుతున్న యువతకు అర్థమయ్యేలా రాజేష్‌నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో గిర్నితండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ సుధీర్‌నాయక్, హేమాని నాయక్, హరిచందర్, మొండ్రాయి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్, నవీన్, మధు, గణేష్, సంతోష్, వీరు, రాజేష్, గణేష్, మహేష్, చందులాల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక వ్యవహారాల అవగాహనపై ఆర్‌బీఐ క్విజ్



బచ్చన్నపేట, జూన్ 27 ప్రభాతవార్త :
ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన అవగాహన కల్పించేదుకు విద్యార్థులలో ఆసక్తి కలిగించే విధంగా భారత అత్యున్నత బ్యాంకు అయిన రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా మోడల్ స్కూల్ బచ్చన్నపేట మండలంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. ఇందులో పోచన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతి, బచ్చన్నపేట మోడల్‌స్కూల్ విద్యార్థులు రెండవ బహుమతి, కొడ్వటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మూడవబహుమతి సాధించారు. ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ గుర్మీత్‌సింగ్, నోడల్ ఆఫీసర్ మూర్తి, ఇన్విజిలేటర్‌గా శ్యామోహన్‌రాజు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజవరం ఎఫ్‌పీవోను సందర్శించిన నాబార్డు రీజనల్ ఆఫీస్ డీజీఎం దీప్తిసునీల్

చిల్పూర్, జూన్ 27 (ప్రభాతవార్త) : చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో నాబార్డు రీజనల్ ఆఫీసు నుంచి జనరల్ మేనేజర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ దీప్తి సునీల్ రాజవరం రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ సందర్శించారు. ఇప్పటివరకు రాజవరం రైతు ఉత్పత్తిదారుల కంపెనీ రైతులకు చేస్తున్న సేవలు, ఇన్‌పుట్ షాప్ ప్యాడీ ప్రొక్యుమెంట్ సెంటరను, సీడ్ ప్రాసెసింగ్‌తోపాటు ఎస్‌ఎస్జీ మహిళలకోసం జూట్‌బ్యాగుల తయారీ, స్కూల్ యూనిఫాం తయారీ శిక్షణ కార్యక్రమాలతోపాటు రానున్న రోజుల్లో డైరీ ప్రొడక్ట్ పై విలువ ఆధారిత ఉత్పత్తులు దీనితోపాటు గోదాం నిర్మాణం దాంతోపాటు సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకుంటామని డీజీఎం, ఎఫ్‌పీవో చైర్మన్ కాల్వ కృష్ణారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు ఏజీఎం ఎల్.చంద్రశేఖర్, నాబార్డు డీడీఎం రవి, చైతన్యతోఆపటు జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్‌కుమార్, ఎఫ్‌పీవో డైరెక్టర్లు రాములు, ఐలయ్య, రాధిక, ఎస్‌ఎస్జీ సంఘ సభ్యులు ఎఫ్‌పీవో సీఈవో కట్ల అనిల్‌కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ గోవులరవాణా అరికట్టేందుకు చెక్‌పోస్ట్ ఏర్పాటు

జనగామ రూరల్, జూన్ 27 (ప్రభాతవార్త) :



బక్రీద్ పండుగను పురస్కరించుకుని అక్రమంగా గోవులను రవాణా అరికట్టేందుకు జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పోలీసుల ఆధ్వర్యంలో జనగామ మండలం పెంబర్తి నేషనల్ హైవేపై ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు వద్ద నిఘా పెంచారు. ఈసందర్భంగా జనగామ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా విధినిర్వహణలో భాగంగా ఆలేరు ఎస్ఐ శ్రీనివాస్ తన బృందంతో కలిసి చెక్‌పోస్టు వద్ద మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరూ కూడా గోవులను అక్రమంగా రవాణా చేయవద్దని, అలా చేసేవారిపై కఠినచర్యలు తీసుకుని వాహనాలను సీజ్‌చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## విద్యార్థుల సౌకర్యార్థం బస్సులు ఏర్పాటు చేయాలి

బచ్చన్నపేట, జూన్ 27 (ప్రభాతవార్త) :



ప్రయాణీకులతోపాటు విద్యార్థుల సౌకర్యార్థం బస్సులు ఏర్పాటు చేయాలని జనగామ డిపో మేనేజర్ జ్యోత్స్నకు బచ్చన్నపేట పార్టీ నాయకులు వినతిపత్రం అందచేశారు. మంగళవారం డిపో మేనేజర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఉదయం విద్యార్థులకోసం జనగామ బస్సును, ఆకునూరు సాల్వాపూర్ పికెట్ బస్సును పునరుద్ధరించమని, జనగామ నుంచి సిద్దిపేట వెళ్ల బస్సులలో రెండు బచ్చన్నపేట, లింగంపల్లి, పడమటికేశ్వాపూర్, నాగిరెడ్డిపల్లి, చేర్యాల మీదుగా సిద్దిపేట నడపుటకు వినతి సమర్పించగా డీఎం సానుకూలంగా స్పందించి రేపటి నుంచి పాఠశాల పిల్లలకు బస్సును పునరుద్దరించి మిగతా వినతుల గురించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలియచేశారన్నారు. కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటర్ చల్లా శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శశిధర్‌రెడ్డి, నాగిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో పలురకాల సేవాకార్యక్రమాలు

జనగామ కల్చరల్, జూన్ 27 (ప్రభాతవార్త) : వాసవిక్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో డౌన్ టు డెస్క్ కార్యక్రమంలో భాగంగా స్థానిక గిర్నిగడ్డలో గల రాజేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు, నెలకు సరిపడ కిరాణ సామాన్లు అందించారు. అదేవిధంగా రైతుకు యూరియా బస్తా తదితర సామాగ్రి అందించారు. అదేవిధంగా సైనికులకు ఘనంగా సన్మానం చేయడం జరిగిందన్నారు. అలాగే బెంచీలను కూడా వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ గుండా ప్రకాశ్‌రావు, జిల్లా గవర్నర్ రవ్వ గీత మాట్లాడారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షులు గట్టు వెంకటేశ్వర్లు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, రీజియన్ చైర్మన్ రాజేష్, జోన్‌చైర్మన్ సిద్ది రవీందరన, గట్టురాధాకృష్ణ, మాశెట్టి రవీందర్, మల్లికార్జున్, రవీందర్ పాల్గొన్నారు.

## సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీసీసీబీ వైస్‌చైర్మన్



కొడకండ్ల, జూన్ 27 (ప్రభాతవార్త) : మండలకేంద్రంలో బుధవారం గ్రామపంచాయతీ, గ్రంథాలయ భవనాల ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం అనంతరం జరిగే సభ వేదిక ఏర్పాట్లను ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్ పరిశీలించారు. రేపు జరిగే సభను పెద్దఎత్తున పార్టీ శ్రేణులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ డైరెక్టర్ కుందూరు అమరేందర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్, స్థానిక ప్రజాప్రతినిదులు, అధికారులు, పార్టీ శ్రేణులు, దయన్న, అభిమానులు పాల్గొన్నారు.

## క్లాసిక్ పాన్ షాపులో చోరీ..



స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 27 (ప్రభాతవార్త) : డివిజన్‌కేంద్రంలోని క్లాసిక్ పాన్‌షాపులో దొంగతనం జరిగిన సంఘటన మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చినదంది. సీఐ రాఘవేందర్ కథనం ప్రకారం సోమవారం రాత్రి క్లాసిక్‌పాన్ షాపులో గుర్తుతెలియని వ్యక్తి దొంగతనానికి పాల్పడి 11వేల రూపాయల నగదు, 1800విలువగల సిగరెట్ పెట్టెలు దొంగిలించినట్లు పేర్కొన్నారు. షాపు యజమాని సర్వర్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈవిషయంపై క్లూస్ టీంను రప్పించి పరీక్షలు చేయించడం జరిగిందని తెలిపారు. వాటి ఆధారంగా అలాగే సీసీకెమెరా ఫుటేజీ ద్వారా దొంగను త్వరలో పట్టుకుంటామని సీఐ తెలిపారు.

## ఆర్టీసీ సేవలు వినియోగించుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 27 (ప్రభాతవార్త) : ప్రజల సౌకర్యార్థం కల్పిస్తున్న ఆర్టీసీ సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఉత్తపు ఉమారాణి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని మండలగూడెం గ్రామంలో ఆర్టీసీ బస్సును పునః ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ప్రైవేటు వాహనంలో ప్రయాణం చేయవద్దని ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలోని వికలాంగులకు ఉచితంగా బస్‌పాస్‌లను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పల వేణుకుమార్, వార్డుసభ్యులు మల్లక్క, వనజ యాదలక్ష్మీ, ఆర్టీసీ ప్రతినిధి, కుర్ర సురేందర్ పాల్గొన్నారు.



## జనగామ ఆర్టీసీ డిపోలో రక్తదాన శిబిరం




జనగామ టౌన్, జూన్ 27 (ప్రభాతవార్త) : టీఎస్‌ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డిగోవర్ధన్‌రెడ్డి, ఎండి. వి.సి.సజ్జనార్‌ల ఆదేశాల మేరకు మంగళవారం జనగామ డిపోలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పి.సుగుణాకర్‌రాజు, జనగామ డిపో మేనేజర్ వి.జ్యోత్స్న హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రామనర్సయ్య, డాక్టర్ మల్లేశ్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్లు, ఆస్పత్రి టెక్నీషియన్లు టి.రాజేశ్వర్, కె.వెంకటస్వామి, కె.రజని, ప్రభుత్వ ఆస్పత్రి ఇతర సిబ్బంది డిపో సూపర్‌వైజర్ కె.రవీందర్, వై.యాదమణిరావు, ఆఫీస్ సూపరింటెండెంట్ ఎం.సమనమయ్య, ఆర్.యాదగిరి, హెడ్‌కానిస్టేబుల్ టీబీఎస్.రెడినడ, సీఆర్‌సీ డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ క్విజ్‌పోటీలో యువతీ యువకులు పాల్గొనాలి



జనగామ టౌన్, జూన్ 27 (ప్రభాతవార్త) : జనగామ పట్టణంలో జూలై 2న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో యువతీ యువకులు పాల్గొని బహుమతులు గెల్చుకోవాలని రాష్ట్రంలో నిరుద్యోగంతో బాధపడుతున్న యువతకొరకు ఏఐసీసీ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో యూత్ నిరుద్యోగ డిక్లరేషన్ విడుదల చేసినట్లు జనగామ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ తెలిపారు. యువతీ యువకులు ప్రతీ గ్రామంలోరాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలో రిజిస్ట్రేషన్ చేసుకుని పరీక్షల్లో పాల్గొని తమ నైపుణ్యతను పరిక్షించుకోవాల్సిందిగా తెలిపారు. క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందచేస్తారన్నారు. కార్యక్రమంలో చింతకింది మల్లేశ్, ఎండి.మజీద్, సుల్తాన్ గోవింద్‌రెడ్డి, సౌద మహేష్, ఎండి.ఫయాజ్, పులిగిల్ల శివ, ఎండి.అజీమ్, బేజాడి హరీష్ పాల్గొన్నారు.

## గురుకుల డిగ్రీకళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

పాలకుర్తి, జూన్ 27 (ప్రభాతవార్త) : మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో పాలకుర్తిలోని గురుకుల డిగ్రీ కళాశాలలో(పురుషులు) ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.హరిప్రసాద్ తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తిలోని డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్, బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్స్, బిజినెస్ అనలటిక్స్, బీఏలో ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, హిస్టరీ కోర్సులలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ఏడాది ఇంటర్ తత్సమాన కోర్సు ఉత్తీర్ణులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ ఈబీసీ, ఎంబీసీ కేటగిరిలకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. విద్యార్థులు మొదటి అటెంప్ట్‌లో కనీసం 50శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని, ఇంగ్లీష్ లో కనీసం 40శాతం మార్కులు రావాలని సూచించారు. వివరాలకు మహాత్మా జ్యోతిబాపూలే మొండ్రాయి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి 9177558295, పాలకుర్తి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరిప్రసాద్ 9989418015 ప్రాంతీయ సమన్వయ అధికారి, నంది హిల్స్ హంటర్ రోడ్ హన్మకొండ వారిని సంప్రదించాలని తెలిపారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసిన ఐటిడిఏ పివో అంకిత్

*భూపాలపల్లి, జూన్27, ప్రభాతవార్త*

ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్ మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేశారు. మేడిపల్లిలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, గొల్లబుద్దారం ఎస్టీ బాలుర హాస్టల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, పనుల పురోగతి వంటి పలు అంశాలను పరిశీలన చేసి విద్యార్థులతో మాట్లాడారు. మేడిపల్లి హాస్టల్‌లో ఆర్ఓ వాటర్ ప్లాంట్ పనితీరు, నిర్వహణ, విద్యార్థుల హాజరు ప్రకారం వండిన ఆహారంను పరిశీలించారు. విద్యార్థులకు ఆహారం అందే విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, గిరిజన సంక్షేమ శాఖ మార్గనిర్దేశం కచ్చితంగా అమలు చేయాలని లేని పక్షంలో డిఫాల్టర్‌లపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఫుడ్ కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గొల్లబుద్దారం హాస్టల్‌లో పెంచుతున్న నర్సరీలోని మొక్కలను తరలించాలని ఎంపిడివో, హాస్టల్ వార్డెన్ రాంగోపాల్‌రెడ్డిని ఆదేశించారు.



## తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడుగా శ్రీపతి

*భూపాలపల్లి, జూన్27, ప్రభాతవార్త*

తెలంగాణ గౌడ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా శ్రీపతి ప్రభాకర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పల్లే లక్ష్మన్‌రావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నియామకపు ఉత్తర్వులను శ్రీపతి ప్రభాకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులను ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా అందరి సహకారంతో రాజకీయ పార్టీలకు అతీతంగా జిల్లాలో ఉన్న దాదాపు 50 వేల మంది గౌడ కులస్తులను ఏకతాటిపైకి తీసుకొని వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని ప్రకటించారు. నా నియామకంకు సహకరించిన గౌడ సంఘం పెద్దలు మొగుళ్ల అశోక్‌గౌడ్, నాచగోని రాజయ్యగౌడ్, బత్తిని కీర్తిలతాగౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పట్టాపురం ఏకాంతంగౌడ్, పల్లె వెంకట్‌గౌడ్, శ్రీపతి గోపిగౌడ్, మామిండ్ల శ్రీనివాస్‌గౌడ్, గడ్డం రాంచందర్‌గౌడ్, దోనికెల నవీన్‌గౌడ్, అనిల్‌గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు

*భూపాలపల్లి, జూన్27, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంను ఏర్పాటు చేయటం జరిగిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ తెలిపారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇప్పటి వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లేనందున జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి సీఎం కేసిఆర్ దృష్టికి తీసుకుపోయి మంజూరు చేయించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు భూముల రిజిస్ట్రేషన్ కోసం 30 నుండి 50 కిలో మీటర్ల దూరం వెళ్లాల్సి వస్తున్నందున, జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని గుర్తించి సీఎంతో మాట్లాడి కార్యాలయంను మంజూరు చేయటం జరిగిందని వివరించారు.

## సింగరేణిలో స్వచ్ఛత కార్యక్రమం

*భూపాలపల్లి, జూన్27, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియా సింగరేణి ఆద్వర్యంలో కృష్ణకాలనీ పరిసర ప్రాంతంలో చెత్తచెదారం, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేయటం జరిగింది. అనంతరం సింగరేణి పాఠశాలలో 8,9,10 తరగతి విద్యార్థులకు స్వచ్ భారత్ అంశంపై వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించినట్లు ఇంచార్జ్ అధికార ప్రతినిధి బి శివకేశవరావు తెలిపారు. ఈ సందర్భంగా డీజీఎం సివిల్ రవికుమార్ మాట్లాడుతూ స్వచ్చత పక్వాడ కార్యక్రమం గొప్పదని, భారతదేశ నిర్మాణంలో స్వచ్ఛత పక్షోత్సవాలు ముఖ్య భూమికను పోషిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గుడ్డ సంచులను వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ భూతంను నిర్మూలించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సివిల్ రవి, ఎన్విరాన్‌మెంటల్ అధికారి కృష్ణప్రసాద్, డివైపీఎం శ్యాంప్రసాద్, హెచ్‌ఎం రవితేజ పాల్గొన్నారు.




## ఉద్యోగ విరమణ అధికారికి సన్మానం

*భూపాలపల్లి, జూన్27, ప్రభాతవార్త*



సింగరేణి జీఎం ఈ అండ్ ఎం వైజికే మూర్తి ఈనెల ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా మంగళవారం భూపాలపల్లి ఏరియా యాజమాన్యం ఘనంగా సన్మానం చేసింది. కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ చేస్తున్న అధికారి వైజికే మూర్తికి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సింగరేణిలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం బండి వెంకటయ్య, ఏజిఎం రామలింగం, జోతి, జివిల్ ప్రసాద్, ఎన్‌విరావు, వెంకట్రామిరెడ్డి, రాజశేఖర్, విశ్వనాథ్, డాక్టర్ సురేష్, బి శివకేశవరావు, కృష్ణప్రసాద్, రజని, శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ డిపోలో రక్తదాన శిబిరం

*భూపాలపల్లి, జూన్27, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఆర్టీసి డిపోలో మంగళవారం రక్తదాన శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ ఉద్యోగులు, ఇతరులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన 30 మంది దాతలకు డీఎం ప్రతిమారెడ్డి సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించాలి

*భూపాలపల్లి, జూన్27, ప్రభాతవార్త*

ప్రవేట్ పాఠశాలల్లో చదివే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని కోరుతూ మంగళవారం టియుడబ్ల్యుజే(ఐజేయు) ఆద్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రాకు, జిల్లా విద్యాశాఖాధికారి రాంకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50శాతం రాయితీ కల్పించటం కోసం సంబందిత అధికారులను ఆదేశించాలని కలెక్టర్‌ను నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మట్టిలో మాణిక్యాలను వెలికితీసి సమాజానికి అందించాలి

*గార్ల, జూన్27 ప్రభాతవార్త:*



గిరిజన గ్రామాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుంటున్న పేదవిద్యార్థులలో అంతర్గతంగా దాగిఉన్న నైపుణ్యాలను మెరుగుపరిచి మట్టిలో మాణిక్యాలను వెలికితీసి సమాజానికి అందించుటకు ఉపాధ్యాయులు కృషిచేయాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ కోరారు. మండల పరిధి సూర్యతండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జుగల్ కిషోర్ అధ్యక్షతన ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం, స్కూల్ బ్యాగులు, నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, 1వ తరగతి విద్యార్థులకు పలకలు, డ్రాయింగ్ పుస్తకాలు ఆయన చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సమాజంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ఉపాధ్యాయులు బోధించే పాఠాలను క్షుణ్ణంగా శ్రద్ధగా గ్రహించి చదవాలని, భవిష్యత్‌లో ఉన్నత చదువులు పూర్తి చేసి ఉన్నతస్థాయిగా ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులను కోరారు. గ్రామీణ స్థాయి వరకు మెరుగైన ప్రభుత్వ విద్య, వైద్యం అందాలని రాష్ట్రప్రభుత్వం చేస్తున్న కృషిని దృష్టిలో పెట్టుకొని మనమందరం నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందించేలా ప్రతి ఒక్కరం విధిగా కృషి చేయాలని కోరారు. పిల్లల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నా మాదృష్టికి తీసుకవస్తే గ్రామాల్లో హెల్త్‌క్యాంపులు నిర్వహిస్తామన్నారు. పిల్లలు ఎటువంటి ఆర్థిక సమస్యలున్నా అన్నివిధాల సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, కందన్ శ్రీనివాసరావు, రమేష్, సిందూరం, వైద్యురాలు డాక్టర్ సాయిలక్ష్మీ, ఫార్మసిస్టు సుందర్‌లాల్, ఏఎన్‌ఎం తార, ఉపాధ్యాయులు గంగావత్ శ్రీనివాస్, అడ్వకేట్ కాంతారావు, ధరావత్ నవీన్, జేత్రం నాయక్, వినోద్, గోపాకృష్ణమూర్తి, గ్రామపెద్దలు, యువత, విద్యార్థులు, తదితరులున్నారు.

## రైతు బాంధవ్యుడు ముఖ్యమంత్రి కేసిఆర్

*ఇనుగుర్తి, జూన్ 27, ప్రభాతవార్త*



రైతు సంక్షేమంకోసం కృషిచేస్తున్న రైతు బాందవ్యుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అని మండలంలోని చిన్ననాగారం రైతు బందు కోఆర్డీనేటర్ బైరు కోంరయ్య అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. వానాకాలం రైతులకు పంటపెట్టుబడిగా వేస్తున్న ఎకరాకి రూ.5వేలు రైతులకు ఎంతో ఉపయోగపడ్తున్నాయన్నారు. రైతుల అశీస్సులతో రాబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం కేసిఆర్ అధికారంలోకి రావడం ఖాయమనే దీమాను వ్యక్తం చేశారు.

# అంగన్వాడీ ఉద్యోగులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

*మహబూబాబాద్, జూన్27, ప్రభాతవార్త*

ఐసిడిఎస్ పరిరక్షణకై అంగన్వాడీ ఉద్యోగులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.జయలక్ష్మి పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 16న ఆదిలాబాద్‌లో జీపుజాత ప్రారంభమై మంగళవారం మహబూబాబాద్‌కు చేరుకోవడంతో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అధ్యక్షతన వ్యవసాయమార్కెట్ వద్ద సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయినా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ఒక్కటి కూడా



పరిష్కారం చేయలేదని, ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీతాలు పెంచాలేదన్నారు. 2018లో టీచర్లకు 1500, హెల్పర్‌లకు 750, మినీ వర్కర్లకు 1250 పెంచినా బడ్జెట్ నుండి ఐసిడిఎస్‌కు 40శాతం నిధులు తగ్గించడం వలన రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని చెల్లించడం సాధ్యం కాదని చెబుతున్నాయి. సుప్రింకోర్టు అంగన్వాడీ ఉద్యోగులకు 1972చట్టం ప్రకారం గ్రాట్యువిటికి అర్హులని తెలియజేసినా ఇప్పటి వరకు దీనిపై స్పందన లేదన్నారు. రాష్ట్రప్రభుత్వం కూడా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా పనిభారం పెంచుతున్నాయని వీటి పరిష్కారం కోసం భవిష్యత్తులో ఉద్యమ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి స్నేహబిందు, సిఐటియు అధ్యక్ష,కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, నాయకులు సరోజ, తిరుపతమ్మ, మంగమ్మ, శివకుమారి, సుజాత, స్వప్న, మంజుల, సరస్వతి, జ్యోతి, పుష్ప, రమ, సంధ్య, పద్మ, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, మల్లేష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో ఉన్న కాలువను పునర్‌నిర్మించి న్యాయం చేయాలి

*డోర్నకల్, జూన్27, ప్రభాతవార్త*

మున్సిపాలిటి పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 118/1/ఈ/1/1 లో గల ఎకరం భూమిలో ఆనంద్‌శర్మ పంట పండించుకొని జీవనం సాగించు కునేవాడు. ఎర్రమట్టితండా, నాగుబండి కుంట, సత్యనారాయణకుంట ద్వారా తరతరాల ుగా వర్షపు నీరు కాలువ ద్వారా బతుకమ్మ చెరువుకు చేరుతాయి. అయితే మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన చిర్ర వీరభద్రం అట్టి కాలువను పూడ్చివేసి తన భూమికి ఆనుకొని ఇంకో కాలువను ఏర్పాటు చేశాడని దీంతో కాలువ ద్వారా పూర్తిగా పంట నష్టం జరుగుతుందని మంగళవారం ఆనంద్‌శర్మ వాపోయాడు. ఇట్టి విషయంపై స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పిర్యాదు చేశానని, అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకొని గతంలో ఉన్న



కాలువను మరల నిర్మించే విధంగా చర్యలు చేపట్టి తగు న్యాయం చేయాలని ఆనంద్‌శర్మ కోరుకుంటున్నాడు.

# ఆశ్రమ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి




*మహబూబాబాద్, జూన్27, ప్రభాతవార్త*

జిల్లాలో ఆశ్రమ పాఠశాలలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయని పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం బయ్యారం మండలంలోని ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు పాఠశాలలో సరిపడ గదుల్లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మరుగుదొడ్లు,మంచినీటి సౌకర్యం కల్పించాల న్నారు. చాలీచాలని నిధులతో మధ్యాహ్న భోజనం పెడుతున్నారని, మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించి నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఆశ్రమ పాఠశాల గదులను రోజువారిగా శుభ్రపరుచాలని, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రమోదర, చరణ్‌తేజ్, ప్రవీణ్, మనోహర, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సంధ్యపై పెట్టిన కేసును ఎత్తివేయాలి

*గార్ల, జూన్27 ప్రభాతవార్త:*

ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వనర్ సంధ్య, మరో156మందిపై పెట్టిన ఉపా కేసును వెంటనే ఎత్తివేయాలని పిఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు ఎం.సైదక్క డిమాండ్ చేశారు. ఉపకేసును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తు మద్దివంచ గ్రామంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన సంధ్య మహిళా హక్కుల, ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడుతున్న ఆమే అక్రమంగా కేసు పెట్టడం కెసిఆర్ నిరంకుశత్వానికి నిదర్శమన్నారు. మహిళా హక్కుల కోసన నలబైయేండ్ల పైగా అవిశ్రాంతంగా పోరాడు తుందని తక్షణం అక్రమంగా బనాయించిన కేసును తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుషిని బాబురావు, గౌని భద్రయ్య, గౌని మల్లేశం, శ్రీరాములు, మల్లికాంబ, పిచ్చమ్మ, మునగాల మహేష్, వెంకన్న, శ్రీరాములు, చంద్రయ్య, పుల్లన్న, తదితరులున్నారు.

## వర్గీకరణ చట్టబద్ధత సాధనకోసం యుద్దానికి సిద్ధంకావాలి

*గార్ల, జూన్27 ప్రభాతవార్త:*

ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధనకోసం అంతిమ యుద్దానికి మాదిగ ప్రజలు సిద్ధం కావాలని ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు గిన్నారపు మురళి తారకరామారావ పిలుపునిచ్చారు. చట్టబద్ధత సాధనకోసం గత29యేండ్లుగా మాదిగలు రాజీలేని పోరాటాలు చారిత్రాత్మకమైందని అన్నారు. ఎస్సికులాల జాబితాలో అన్ని కులాలకు న్యాయం జరిగేలా పార్లమెంటులో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఉద్యమాన్ని నిర్మాణాత్మకంగా బలోపేతం చేయుటకు ఈనెల30న పరకాల పట్టణంలో జిల్లాస్థాయి మహసభను నిర్వహించనున్నట్లు తెలిపారు.

# క్విజ్ పోటీ విజేతలకు బహుమతులు అందజేత

*గార్ల, జూన్27 ప్రభాతవార్త:*



స్టేట్ బ్యాంకు ఆఫ్ఇండియా ఆద్వర్యంలో గార్ల బయ్యారం మండలాలలోని పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతి ప్రకటించి, ప్రశంసా పత్రాలను అందించారు. క్విజ్ పోటీల్లో గార్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు మౌనిద్దిన్, వరుణ్, ప్రథమ స్థానంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయ్యారం విద్యార్థులు మనోజ్‌కుమార్, రెహమాన్ శాన్వాయ్ ద్వితీయ స్థానంలో, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ముల్కనూరు విద్యార్థులు స్రవంతి, సమత, తృతీయస్థానంలో నిలవగా విజేతలకు గార్ల ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ దిలీప్‌కుమార్ నగదు బహుమతి ప్రకటించి ప్రశంసా పత్రాలను ఆయన అందజశారు. మొదటి బహుమతిగా 5000, ద్వితీయ బహుమతిగా 4000, తృతీయ బహుమతిగా 3000 రూపాయలను గెలుపొందిన విద్యార్థుల వారిఖాతాలో జమజేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు రంగా వెంకట్రావ్, శీలంశెట్టి వెంకటేశ్వర్లు, ఉపాద్యాయులు చింతనిప్పు రమేష్‌లున్నారు.

# గిరిజన సాగురైతులకు భూపట్టాలు ఇవ్వాలి

*గార్ల, జూన్27 ప్రభాతవార్త:*




. పుల్లూరు ఉమ్మడి గ్రామ పంచాయితీ చిన్నబంజరా, కట్టుకుంట తండాలకు చెందిన గిరిజన రైతులు తాతముత్తాల కాలం నుండి సాగుచేసు కుంటున్న అందరికి పట్టాలు ఇవ్వాలని న్యూడెమక్రసి మండల కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. సాగుచేసుకుంటున్న గిరిజన రైతులందరికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ మంగళవారం ప్రదర్శన నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పంచాయితీ పరిధిలో సుమారు 1200 ఎకరాలు గిరిజనులు సాగుచేసుకుంటున్న భూమిలో 1100ఎకరాల భూమికి పట్టాలు ఇచ్చారని, మిగితా 100ఎకరాల భూమికి అదికారుల నిర్లక్ష్యం కారణంగా పట్టాలు రాలేదని, అనేకమార్లు కార్యాలయం చుట్టు తిరిగి విన్నవించుకున్నా అదిగో ఇదిగో అంటు కాలయాపన చేస్తున్నారని, దీని మూలంగా గిరిజన రైతులు నష్టపోతున్నారని, ఇప్పటికైనా రైతులందరికి పట్టాలు ఇవ్వాలని లేని యెడలా గిరిజన రైతులతో ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐకెఎంఎస్ మండల కార్యదర్శి ఎం.వీరభద్రం, ఉపాద్యక్షులు మాలోత్‌మాన్య, మండల అద్యక్షులు సూత్రపు మనోహర్, గిరిజన రైతులు పంచిరాం, మంగిలాల్, వెంకటేశ్వర్లు, బాణోత్ లక్ష్మ, తేజావత్ సునిత, సుమిత్ర, లక్ష్మి, తేజావత్ వెంకట్రామ్, రమేష్, సరిలాల్, హరిదాస్, తరుణ్, మోతిలాల్, తదితరులున్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# వికలాంగుల ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్

*కురవి, జూన్27, ప్రభాతవార్త*



వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్ అని వికలాంగుల హక్కుల జాతీయ వేధిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌డి ఖాజా అన్నారు. మంగళవారం హెలెన్ కెల్లర్ 142వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అ సంఘం మండల అధ్యక్షులు రడం గౌరమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వికలాంగుల అభివృద్ధికై నిరంతరం పాటుపడుతూ అనునిత్యం పోరాటాల్లో నిర్వహించిందన్నారు. ఆమె ఆశయ సాధన కోసం వికలాంగులందరు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నాటి మల్లిఖార్జున్, రడం సారయ్య, వీరన్న, రామడుగు జనార్ధనచారి, మోహన్‌రావు, బండారి రాంబాబు, ఎం.సీతయ్య, ఉమేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిసిరోడ్డు పనులు ప్రారంభం



*కురవి, జూన్27, ప్రభాతవార్త*

మండలంలోని లింగ్యాతండాలో ఎమ్మెల్యే సిడిఎఫ్ నిధుల నుండి మంజూరైన రూ.10లక్షల సిసిరోడ్డు నిర్మాణ పనులను మంగళవారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ నాయకత్వంలో తండాల్లో సిసిరోడ్ల సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. నియోజకవర్గంలో ఏ తండాకెళ్లినా తారురోడ్డుతో దర్శినమిస్తున్నాయని రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేకే పట్టం కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, ఆలయ మాజీ చైర్మన్ బాదావత్ రాజునాయక్, సర్పంచ్ బాదావత్ రవి, నాయకులు రామకృష్ణ, వెంకన్న, రపేల, పార్టీ అధ్యక్షుడు బాదావత్ లక్ష్మణ్, బానోత్ యుగేందర్, పండరి, జగిత్య, హరినాయక్, స్వామినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో శాకంబరి ఉత్సవాలు

*కురవి, జూన్27, ప్రభాతవార్త*



ఆషాడమాసం శాకంబరి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని, స్వామివారిని కూరగాయాలతో శాకంబరి రూపంలో అలంకరించారు. ప్రతియేటా నిర్వహించే ఈ శాకంబరి ఉత్సవాల్లో ఆలయ అర్చక కుటుంబాలు అమ్మవారిని వివిధ రకాల కూరగాయాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి నిర్మల, తాటికోండ రేణుక, పెనుగొండ రజిత, పెనుగొండ ఉమాదేవి, పలువురు మహిళలు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణదారుల వేదింపుల నుండి రక్షించాలి

*డోర్నకల్, జూన్27, ప్రభాతవార్త*



తమ భూమిని ఆక్రమించి వేదిస్తున్న బాలాజి నుండి తమను రక్షించాలని మాన్యతండాకు చెందిన వాంకుడోతు ధర్మ, అతని కుమారుడు రమేష్‌లు కోరారు. మంగళవారం మాట్లాడు తూ.. తాము ఊర్లో లేని సమయంలో తమ భూమిలో రాళ్ల నాటి కంచ వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన తల్లి చిన్నతనంలోనే మరణించడంతో తండ్రి తాగుడుకు బానిసై భూమిని పట్టించుకోలేదని ఇదే అదునుగా భావించిన తన బాబాయి భూమిని ఆక్రమించుకున్నారని తెలిపారు. గతంలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టగా వారు అభిప్రాయం చెప్పక ముందే బాలాజీ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నాడని క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు.

# గోవద జరుగకుండ చర్యలు చేపట్టాలి

**-మహేష్ అగర్వాల్**

నెల్లికుదురు, జూన్ 27, ప్రభాతవార్త




త్వరలో బక్రీద్ పండుగ సమీపిస్తున్నందున గోవద జరుగకుండ ప్రభుత్వం కఠినమైన ఆదేశాలు ఇస్తూ చర్యలు చేపట్టాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండలంలోని సొళ్ళతండాలో గోశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.....రానున్న బక్రీద్ పండుగను పురష్కరించుకుని ముందుగానే గోవదశాలలను గుర్తించి మూసివేయాలని డిమాండ్ చేశారు. బక్రీద్ పండుగకు ముందు,తరువాత అంతరించిపోతున్న ఆవులు, దూడెలకు షెడ్‌లను నిర్మించడం ద్వార పునరావాసం అందించడం జరుగుతుందని, ఈ విషయంలో ఎస్‌పిసిఏతో వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. బక్రీదు పండగకు ముందు తరువాత 10రోజుల వరకు పశువల సంతలను రద్దు చేయాలన్నారు. పశువుల అక్రమవదకు పాల్పడుతున్న కసాయి కార్యక్రమాలను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,ప్రత్యేక పోలీస్ బృందాలు, టాస్కు ఫోర్సు ను నియమించాలన్నారు.పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ గోశాల వెల్పేర్ సొసైటీ కార్యదర్శి రవీందర్ నాయక్,సర్పంచ్ ధరంసోత్ మంగ్యా నాయక్,వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో పెండింగ్ ఫైల్స్ లేకుండా ఉండాలి

**- డిజిఎం పర్సనల్ జి.రాజేంద్ర ప్రసాద్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఏరియాలో పెండింగ్ ఫైల్స్ లేకుండా ఉండాలని సింగరేణి ఆర్జీ 2 డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ పర్సనల్ విభాగం అధికారులకు సూచించారు. గురువారం పర్సనల్ విభాగం అధికారులతో సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఆర్జీ 2 ఏరియాలో పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులు, సిఎంపిఎఫ్, హెచ్‌బిఎల్‌ఆర్‌ఎస్, మెడికల్ కార్డ్స్, క్వార్టర్ల కేటాయింపు, ఉద్యోగుల క్రమశిక్షణ చర్యలు, నామినేషన్ ఫారాలను పూర్తి చేయించడం, డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ సమయంలో పేర్లు పంపించేటప్పుడు ఖచ్చితంగా నిబంధనల ప్రకారం అన్ని రకాల డాక్యుమెంట్లు పరిశీలనలు జరిపి ప్రతిపాదించాలని ఆయన అధికారులకు సూచించారు. సమావేశంలో పర్సనల్ మెనేజర్ ఎస్.అనిల్ కుమార్, డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్, సీనియట్ పర్సనల్ అధికారులు మండల శ్రీనివాస్, సురేందర్, సంక్షేమాధికారి ఓంకారి బాబు, ఆఫీస్ సూపరింటెండెంట్లు బయరాజ్, రమేష్ తదితరులున్నారు.

## సిఎం కెసిఆర్ పర్యటనలో పెద్దపల్లి ఎంపీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

మహారాష్ట్రలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతంలో భాగంగా బిఆర్ఎస్ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రెండు రోజుల మహారాష్ట్ర పర్యటనలో భాగంగా అక్కడి వివిధ పుణ్యక్షేత్రాల సందర్శనలో భాగంగా రాష్ట్ర మంత్రులతో, సహచర ఎంపీలతో కలిసి బస్సులోపుణ్యక్షేత్రాల సందర్శనకు బయలు దేరగా, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మహిళా శిక్ష సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాజ్య సభ సభ్యుడు బండిపార్థసారథి, రవి చంద్ర ఉన్నట్లు తెలిపారు.

## వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

స్వచ్ఛతా పక్వాడా పక్షోత్సవాల సందర్భంగా సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని సెక్టార్ 3 సింగరేణి పాఠశాలలో మంగళవారం యైటింక్లయిన్‌కాలనీలోని అన్ని పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్‌ఓటూ జిఎం బచ్చ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించడం వల్ల విద్యార్థులు మంచి చదువులు చదివి గొప్ప ప్రయోజకులు అవుతారని, పాఠశాలల ఆవరణ పరిశుభ్రంగా ఉంచడం ప్రతీ విద్యార్థి బాధ్యతగా భావించాలని అన్నారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.పురుషోత్తం, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యా యులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలి

**- జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ పిలుపునిచ్చారు. జూలపల్లి మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ఎంపిపి కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ద్వారా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈజిఎస్‌లో 100 రోజుల పని పూర్తి చేసిన 35 మంది మహిళలను గుర్తించి వారికి జ్యూట్ బ్యాగులు కుట్టడంలో శిక్షణ ఇస్తారని అన్నారు. ఈ శిక్షణ సమయంలో ప్రతీ ఒక్కరికి రోజుకు 272 రూపాయలు, వారికి కావాల్సిన భోజన వసతి ఏర్పాటు చేశారని, ఈ శిక్షణ 13 రోజుల పాటు ఉంటుందని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందని, వారికి స్వయం ఉపాధికి బ్యాంక్ ద్వారా లోను సదుపాయం కూడా ఉంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళలకు ఇది మంచి అవకాశమని, రానున్న రోజులో మహిళలు స్వయం ఉపాధి ఏర్పాటుచేసుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి మొగురం రమేష్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు దండె వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఎ ఎపిడి సత్యనారాయణ, ఎస్‌బిఐ ఆర్‌సిటి డైరెక్టర్ సంపత్‌కుమార్, ఎంపిడిఓ వేణుగోపాల్ రావు, ఎపిఓ సదానందం, ట్రైనింగ్ అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## ముదిరాజ్ యువజన అధ్యక్షుడిగా మట్ట రాజ్ కుమార్

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండల ముదిరాజ్ యువజన అధ్యక్షుడిగా రత్నాపూర్ గ్రామానికి చెందిన మట్ట రాజ్ కుమార్ ను నియమిస్తున్నట్లు మంథని నియోజకవర్గ ముదిరాజ్ ఇంచార్జి అట్టెం రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సంధర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ మండలానికి చెందిన ముదిరాజుల ఐక్యతను బలోపేతం చేస్తూ ఆర్థికంగా ఎదగడం కోసం ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను అర్హులైన వారికి అందేవిదంగా కృషి చేస్తానని తెలిపారు.అదేవిదంగా తనపై నమ్మకంతో తన నియామకానికి సహకరించిన రామగిరి మండలానికి చెందిన ముదిరాజ్ కుటుంబ సభ్యులకు దన్యవాదాలు తెలుపుతూ తనను నియమించినందుకు నియోజకవర్గ ముదిరాజ్ ఇంచార్జి అట్టెం రమేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాజ్ కుమార్ నియామకం పట్ల రత్నాపూర్ ముదిరాజులు హర్షం వ్యక్తం చేశారు.

# తొర్రూరు వార్త



## మూడోసారి గెలిపించుకుని మంత్రిగా చూస్తాం

నెల్లికుదురు, జూన్ 27, ప్రభాతవార్త



జన హృదయనేత, నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌ను మహాబాద్ శాశస సభ్యులుగా ముచ్చటగా మూడో సారి గెలిపించుకుని మంత్రిగా చూడటానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని మండలంలోని నైనాల బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు, మండల యువజన నాయకులు పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.....నిత్యం ప్రజల్లో ఉంటూ,ప్రజల పనులు, నియోజకవర్గ అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు పోతున్న స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అఖండ మెజారీతో గెలిపించుకోవడానికి ప్రజలతోపాటు కేసిఆర్ పథకాలను అందుకున్న ప్రతి లబ్దిదారుడు ముందుకోస్తున్నారన్నారు.మహాబాద్ నియోజకవర్గంలో మూడోసారి ఎమ్మెల్యేగా బానోతు శంకర్‌నాయక్ గెలుపుఖాయం,మంత్రి కావడం ఖాయమని తన మనోభావాన్ని వ్యక్తపరిచారు.

## రైతు బాంధవ్యుడు ముఖ్యమంత్రి కేసిఆర్

ఇనుగుర్తి, జూన్ 27, ప్రభాతవార్త



రైతు సంక్షేమంకోసం కృషిచేస్తున్న రైతు బాందవ్యుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అని మండలంలోని చిన్ననాగారం రైతు బందు కోఆర్డినేటర్ బైరు కోంరయ్య అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. వానా కాలం రైతులకు పంటపెట్టుబడిగా వేస్తున్న ఎకరాకి రూ.5వేలు రైతులకు ఎంతో ఉపయోగపడ్తున్నాయన్నారు. రైతుల అశీస్సులతో రాబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం కేసిఆర్ అధికారంలోకి రావడం ఖాయమనే దీమాను వ్యక్తం చేశారు.

## సరికొత్త టెక్నాలజీతో గ్రామాల్లోకి బిఎస్ఎన్ఎల్ సేవలు

**- బిఎస్ఎన్ఎల్ డిజిఎం దినేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాబోయే మూడు నెలల్లో జిల్లాలో బిఎస్ ఎన్ఎల్ 4జి సేవలు అందుబాటులోకి రాను న్నాయని డిప్యూటీ జన రల్ మెనేజర్ దినేష్ తెలిపారు. మంగళవారం బిఎస్ఎన్ఎల్ కార్యాల యంలో నిర్వహించిన వినియోగదారుల అవగాహన సదస్సుకు హాజరైన ఆయన మాట్లాడారు. కరీంనగర్ పరిధిలో జరిగిన అగ్ని ప్రమాదం వల్ల 15 రోజుల క్రితం నిలిచిపోయిన సేవలు తిరిగి ప్రారంభం అయ్యాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంస్కరణలతో బిఎస్ఎన్ఎల్ సేవలు, నూతన టారిఫ్ గల బ్రాడ్ బ్యాండ్, మొబైల్ ప్లాన్స్ అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు వివరించారు. ప్రస్తుతం 3జీ సేవలు ఉన్న గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన 4జి సేవలు ప్రారంభం జరుగుతుందన్న ఆయన, సెప్టెంబర్ నెలలో 5జి కూడా వచ్చే అవకాశాలు లేకపోలేదని విశ్వాసం వ్యక్తం చేశారు. సైబర్ భద్రత, ఇంటర్నెట్ స్పీడ్ పరంగా బిఎస్ఎన్ఎల్‌కు సాటి లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా డిగ్రీ విద్యార్హత కలిగిన యువకులకు ఉపాధి అవకాశాలు, సింకార్డుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. మరిన్ని విషయాల కోసం 9490133533, 9423567609 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. ఈ అవగాహణ సదస్సులో ఎజిఎం మోహన్, డివిజనల్ ఇంజనీర్ హరీష్ సింగ్, అధికారులు మహేందర్, రమేష్, రాజశేఖర్, పద్మ, రవి, వినియోగదారులు తదితరులున్నారు.

# పేదల కలలు నెరవేర్చనున్న కాంగ్రెస్



గూడూరు, జూన్ 27, ప్రభాతవార్త

రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీయేనని, పేద వర్గాల కలలు నెరవేర్చేందుకు కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మండలంలోని ఊట్ల శివారు సరస్వతినగర్ గ్రామంలో మంగళవారం పర్యటించి కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల హామీల గురించి వివరించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద కుటుంబాల సొంతింటి కల నెరవేర్చేందుకు రూ.5 లక్షలు ఆర్థికసాయం అందివ్వనుంద న్నారు. అదేవిధంగా రైతులకు ఏకకాలంలో పంట రుణాల మాఫీ చేపడుతుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కొరకు కాంగ్రెస్‌పార్టీని గెలిపించుకోవాలని కోరారు. అనంతరం ఊట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త లింగాల చంద్రయ్య కుమారుడు వెంకటేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా మురళీనాయక్ ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆర్థికసాయ మందించారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, శంకర్, శివకృష్ణ, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలి



గూడూరు, జూన్ 27, ప్రభాతవార్త

బ్యాంకింగ్ వ్యవస్థ, బ్యాంకుల పనితీరుపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని యూనియన్ బ్యాంక్ నోడల్ అధికారి బన్సీలాల్ అన్నారు. ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా ఆర్‌బిఐ ఆదేశాల మేరకు గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఆర్థిక అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థి దశ నుండే బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని, అది వారి బంగారు భవిష్యత్తుకు ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో గూడూరు, కొత్తగూడ, గంగారం, బయ్యారం మండలాల్లోని పాఠశాలల బాలబాలి కలు పాల్గొన్నారు. ఇందులో మండలంలోని అయోధ్యాపురం విద్యార్థులు జ్యోతి, నవీన్‌లు ప్రథమ బహుమతి పొందగా బయ్యారం మండలం ఉప్పలపాడుకు చెందిన విద్యార్థులు సాత్విక, అనూషలు ద్వితీయ బహుమతి, గూడూరు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వింకితచ, రచనలు తృతీయ బహుమతి పొందారు. కాగా వీరికి ప్రశంసా పత్రాలు బహుక రించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మీఓ శ్రీదేవి, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన కుటుంబాలకు పట్టాల పంపిణీ చేయాలి

**-తహసిల్దార్‌కు వినతిపత్రం**

వాజేడు ప్రభాతవార్త:

మండల పరిధిలోని పేరూరు గ్రామానికి చెందిన 26 గిరిజన కుటుంబాలకు 2004 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అసైన్మెంట్ చేసి భూ పంపిణీ చేయడం జరిగింది. ఆ గిరిజన కుటుంబాలకు నేటి వరకు పట్టాలు పంపిణీ చేయలేదని వెంటనే పట్టాలు పంపణీ చేయాలని వాజేడు తహసిల్దార్ సర్వర్‌కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గిరిజన కుటుంబాలతో కలిసి మంగళవారం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ.. బాధిత గిరిజన కుటుంబాలకు వెంటనే పట్టాలు పంపిణీ చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వత్సవాయి జగన్నాధరాజు, నాగారం సర్పంచ్ తల్లడి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## విత్తనాల గందరగోళాన్ని ఆపాలి

**-తీగల ఆగిరెడ్డి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి**



గోవిందరావుపేట ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా కొనసాగుతున్న విత్తనాల గందరగోళాన్ని వెంటనే ఆపాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంటలని పసర గ్రామంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఎం నాయకులు, రైతుల సమావేశంలో ఆగిరెడ్డి మాట్లాడుతూ.. రైతులను మిల్లు యాజమాన్యం రోజుకో ప్రకటన చేస్తూ గందరగోళం పెడుతున్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేసే వాళ్ల మీద అధికారులు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. అధికారికంగా అసలు మిల్లర్లకు కొనుగోలుకు సంబంధం లేదు. అవి ప్రభుత్వం కొంటుంది. ఏమైనా ప్రాబ్లం ఉంటే ప్రభుత్వం చూసుకోవాలా తప్ప మిల్లర్లకు ఏం సంబంధం లేదని, మిల్లర్ల ఆధిపత్యాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కడారి నాగరాజు, పొదిలి చిట్టిబాబు, సోమ మల్లారెడ్డి, గుండు రామస్వామి, కావ కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాలు పట్టించుకోవద్దు



కేసముద్రం, జూన్ 27, ప్రభాతవార్త

ప్రజలు మూఢ నమ్మకాలను పట్టించుకొని అనవసరమైన భయాందోళనలకు గురికావద్దని, వాటిని ఎంతమాత్రం నమ్మవద్దని కేసముద్రం ఎస్ఐ తిరుపతి అన్నారు. మండలంలోని అన్నారం గ్రామంలో సోమవారం రాత్రి పోలీస్ జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో కళాప్రదర్శనలు నిర్వహించారు. సామాజిక రుగ్మతలపై ప్రజలను చైతన్య పరచే విధంగా వారు తమ కళాప్రదర్శనలను ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మూఢనమ్మకాలను పాటించడం వల్ల, నిరక్షరాస్యత, బాల్య వివాహాల వల్ల ప్రజలకు జరిగే నష్టాలను వివరించారు. గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక సంఘటనలు జరిగినా వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని కోరారు. చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని, సమాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



కేసముద్రం, జూన్ 27, ప్రభాతవార్త

మండలంలోని ఇంటికన్నె ఎంపిటిసి సభ్యురాలు రజిత మామయ్య చేలగోల పెద్ద ముత్తయ్య మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ పరామర్శించారు. ఈ సందర్భంగా ముత్తయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళుల ర్పించారు. ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ముత్తయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, ధనసరి ఉపసర్పంచ్ బానోతు వెంకన్న పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతిభా పరీక్ష



కేసముద్రం, జూన్ 27, ప్రభాతవార్త

మండలంలోని విలేజి కేసముద్రం ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్‌బిఐ బ్యాంకు ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పరీక్షలు నిర్వహించారు. బ్యాంకింగ్, ఆర్థిక అంశాలపై అవగాహన కలిగించే విధంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో 12 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో కేసముద్రం స్టేషన్ హైస్కూల్ విద్యార్థులు అశిత, ప్రణయ్‌లు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించగా వారికి నగదు పారితోషికంతో పాటు ప్రశంసాపత్రాలు అందజేసారు. క్విజ్ పోటీల్లో ప్రతిభను ప్రదర్శించి బహుమతులు పొందిన విద్యార్థులను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

# గ్రూప్ 4 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** గ్రూప్ ఫోర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో గ్రూప్-4 పరీక్షల నిర్వహణపై అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, ప్రఫుల్‌దేశాయ్‌లతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ జూలై 1 శనివారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4 పరీక్షల నేపథనయంలో జిల్లాలో తీసుకోవాల్సిన చర్యల గురించి చీఫ్ సూపరింటెండెంట్లు, లైసెన్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, సెంటర్ నిర్వాహకులు ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు సౌకర్యాలు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీకెమెరాలు, తాగునీరు, టేబుల్స్, విద్యుత్ తదితర మౌళిక వసతులు సౌకర్యాలు తనిఖీ చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే పలు దఫాల్లో పరీక్షల నిర్వహణపై సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. పరీక్షలు జరుగు ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి 144సెక్షన్ విధించడం జరుగుతుందని పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 29సెంటర్లు ఏర్పాటు చేసినట్లు పరీక్షల నిర్వహణకోసం 29మంది లైసెన్ ఆఫీసర్లు, 8మంది రూట్ ఆఫీసర్లు 29మంది చీఫ్ సూపరింటెండెంట్లను నియమించామని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్ ఏర్పాటు చేసి ఏదైనా సాంకేతిక సమస్యలు, సెంటర్ల వివరాలు హాల్‌టికెట్ల వివరాల కోసం ఉదయం8గంటల నుంచి రాత్రి 7గంటల వరకు 630 3928 718 నెంబర్లులో సిబ్బంది అందుబాటులో ఉంటారని అభ్యర్థులకు ఎలాంటి సందేహాలు ఫోన్‌కాల్ చేయవచ్చని తెలిపారు. జిల్లాలో 10,654మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు అందులో 29మంది బ్లైండ్ అభ్యర్థులు, 202మంది దివ్యాంగ అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30గంటల నుంచి 5గంటల వరకు రెండవ పేపర్లకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పరీక్షా కేంద్రాలలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేశామని పరీక్ష విధులకు హాజరయ్యే సిబ్బంది సైతం నిబంధనలు పాటించి విధులు నిర్వహించాలని సూచించారు. ఈసమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి, జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## సీపీఐ నేత చాడ వెంకటరెడ్డి




**జనగామ టౌన్, జూన్ 27 ప్రభాతవార్త :** హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. కార్మిక నాయకుడు ఆకుల పెంటయ్య 11వ వర్ధంతి సభ ఏఐటీయుసీ ఆధ్వర్యంలో షాప్ అండ్ గ్రేన్ మార్కెట్ హమాలీ యూనియన్ కార్యాలయంలో ఏఐటీయుసీ జనగామ జిల్లా గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి అధ్యక్షత వహించగా చాడ వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆకుల పెంటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇతర కార్మికులకు ఉన్నట్లుగా హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి హక్కులు కల్పించాలన్నారు. పాలకులు స్పందించకపోతే కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులుగా తమవంతు సహకారం అందిస్తామన్నారు. బీజేపీ అధికారంలోకి వచినచన తరువాత కార్మికుల హక్కులు హరిస్తూ చట్టాలు చేసేందుకు పూనుకుందని, పోరాటం ద్వారా వాటిని తిప్పికొట్టామన్నారు. దేశంలోనే బలమైన సంఘంగా హమాలీ కార్మికులకోసం ఏఐటీయుసీ పోరాటం చేయనుందన్నారు. జనగామ జిల్లా పోరాటాల జిల్లా అని, అనేకమంది త్యాగం ఉందన్నారు. ఆకుల పెంటయ్య లాంటి వారు కార్మికోద్యమం బలోపేతం చేశారని ఆలాంటి నాయకుల స్ఫూర్తితో పోరాటాలు చేయాలని కొనియాడారు. కార్యక్రమంలో ఏఐటీయుసీ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి మాట్లాడుతూ హమాలీ యూనియన్ ఏర్పాటులో ఆకుల పెంటయ్య సేవలు మరువలేమని, ఆనాడే కార్మికులు పైస పైస పోగుచేసి భూమికొనడంతోపాటు బిల్డింగ్ నిర్మించారన్నారు. కార్మికులు సంఘటితంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. వర్ధంతి సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, అధ్యక్షులు కేమిడి మల్లయ్య, నాయకులు కొరనేపాక వెంకటనర్సయ్య, ఆదిసాయన్న, పాతూరి సుగుణమ్మ, చామకూర యాకూబ్, ఐలయ్య, వీరస్వామి, నాగేష్, రాజు, యాదగిరి, సిద్దులు, చంద్రయ్య,మంగళంపల్లి జనార్ధన్ పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఆసరాగా నిలిచిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



**ములుగు రూరల్ ప్రభాతవార్త:** మండలంలని ఇంచర్ల గ్రామానికి చెందిన శానవేని కర్ణాకర్-కవిత దంపతులకు ఇద్దరు పిల్లలు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ పిల్లలను పోషించేవారు. గతంలో తండ్రి, ఇప్పుడు తల్లిని కోల్పోయిన పిల్లలు నిరాశ్రయుల్యారు. తల్లిదండ్రులను కోల్పోయి, నిరాశ్రయులైన పిల్లలకు ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆసరాగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. స్థానికులు సమాచారం మేరకు మంగళవారం వెళ్లి బాధిత కుటుంబాన్ని తస్లీమా పరామర్శించారు. చిన్న తనంలోనే తల్లిదండ్రులను కోల్పోవడం పిల్లలకు తీరని లోటని, ఆమె మరణం బాధాకరమని, మృతి పట్ల సంతాపం తెలిపారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యంతో పాటు రూ.2వేల సాయం అందించి సహృదయం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.
























# సిద్దేశ్వర స్వామి మొదటిమెట్టువద్ద భిక్షాటన చేస్తా..

**బచ్చన్నపేట, జూన్ 27 ప్రభాతవార్త :** అవసరమైతే కొడ్వటూరు స్వయంభు సిద్దేశ్వర స్వామి మొదటి మెట్టువద్ద అడుక్కుని తింటాను తప్ప ఇలాంటి వ్యక్తిత్వం గానీ ఆలోచన సరళిగానీ నాది కాదు అని సర్పంచ్‌ల ఫోరం బచ్చన్నపేట మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి అన్నారు. గత కొన్నిరోజులు జరుగుతున్న పరిణామాలు ఈనెల 15న రిటైర్డు ఎంపీడీవో రామకృష్ణయ్య కిడ్నాప్ హత్యకు సంబంధించిన విషయంలో వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియచేశారు. అనంతరం ఈ ఘటనకు సంబంధంలేకుండా తనను ఇరికించే ప్రయత్నంలో నాకు నా కుటుంబ సభ్యులకు కూడా అంతే బాధ కలుగుతుందని, ఈసందర్భంగా మీడియాద్వారా ప్రజల దృష్టికి తీసుకరావాలనుకుంటున్నట్లు తెలిపారు. రిటైర్డు ఎంపీడీవోరామకృష్నయ్యకు తనకు ఎలాంటి పరిచయం లేదని ఇది కేవలం హత్యానేరం అంగీకరించిన వ్యక్తి సొంత భూమి వివాదాల కారణమని అర్థమవుతుందన్నారు తనకు వారికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఎలాంటి విబేధాలు, సంబంధాలు లేవన్నారు. ఈ హత్య తానే చేయించానని అనడం విడ్డూరంగా ఉందన్నారు. అవసరమైతే కొడ్వటూరు సిద్దేశ్వర స్వామి మెట్టు వద్ద అడుక్కుని తింటాను తప్ప ఇలాంటి వ్యక్తిత్వంగానీ ఆలోచన సరళిగాని తనది కాదన్నారు. ఇది కేవలం తనపై ఉన్న అక్కసుతో మండలపరిధిలో తనకు వస్తున్న ప్రజాదరణ చూసి జిల్లాలో తనకు గ్రామపంచాయతీకి వస్తున్న అవార్డులను చూసి ఓర్వలేక కొందరు గిట్టని అసూయపరులు దివంగత రామకృష్ణయ్య కుటుంబ సభ్యులను తప్పుదారి పట్టించి తనపై తప్పుడు, సంబంధంలోని ఆరోపణలు చేయిస్తున్నారన్నారు. ఈ తప్పుడు ఆరోపణలు మానుకుని నిజంగా రామకృష్ణయ్య హత్యకు ప్రత్యఓంగా పరోక్షంగా సంబంధం ఉన్న, సహకరించిన వారిని విచారణ చేసి చట్టరిత్యా శిక్షించాలని సంబంధిత అధికారులను కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందరన, మండల అధ్యక్షుడు బొడెగం చంద్రారెడినడ, కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, సరపంచ్‌లు రమేష్, మధుప్రసాద్, రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మీకనకయ్య, రాజు, రజిత వెంకటప్రడ్డి, కవితరాజనర్సు పాల్గొన్నారు.

